ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు

## శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి




- డయల్ 100కు త్వరితగతిన స్పందించి బాధితులకు అండగా నిలబడాలి - నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

2వ పేజీలో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# ప్రభాత వార్త

బుధవారం 16, జూలై 2025 | 16 పేజీలు




# తనిఖీల జాడేది?

## అధికారులకు కానరాని బహుళ అంతస్తులు





- దర్జాగా మూడంతస్తుల నిర్మాణం..
- లిఫ్టు ఏర్పాటు
- గల్లీ రోడ్డు ఆక్రమించుకొని మరీ నిర్మాణం
- నిద్రావస్థలో సంబంధిత అధికారులు
- అధికారులకు లక్షల్లో ముడుపులు.?


2వ పేజీలో...

"హవ్వా... ఏంటి... ఇంత భారీగా నిర్మాణం జరుగుతున్నా... ఒకటి కాదు రెండు కాదు... ఏకంగా మూడు అంతస్తుల నిర్మాణం పూర్తి చేశారు... అయినా అధికారులకు కనపడటం లేదు... అది కూడా బఫర్ జోన్‌లోనే ఉంది... పక్కనే మొర్రేడు వాగు కాలువ కూడా ఉంది... దాన్ని కూడా ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇది సరిపోదన్నట్టు ఏకంగా ఆ స్థలం ముందు ఉన్న రోడ్డును సైతం ఆక్రమించుకొని గోడ నిర్మించు కున్నారు...

కొత్తగూడెం, జూలై 15 - ప్రభాతవార్త

## అమరవీరుల వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- ఏడాదిలో 357మంది కామ్రేడ్‌లు అమరులయ్యారు
- వీరిలో 136 మంది మహిళలు,31 మంది విప్లవకారులు
- అమరవీరుల త్యాగాలు వృధాకావు - మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ పేరిట సంచలన లేఖ విడుదల


2025 जूलाई 28 तिंचि 3 आगस्त एव
स्मारक सम्ताह तुन लड़ाकु जोश
मानेमायकाल!

टी, पीएलजीए, संयुक्त मोर्चा तुन, क्रांतिक
तुन बचा कियाकाल!

व्यापक जनता तुन वर्ग संघर्ष, गेरिल्ला युद्ध तै संग
कगार युद्ध तुन विफल कीयाकाल!!

[illegible]

चर्ल, ప్రభాతవార్త :

మావోయిస్టులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో యేడాదికాలంలో 357 మంది కామ్రేడ్‌లు అమరులయ్యారని, వీరిలో 136 మంది మహిళలు, 31 మంది విప్లవకారులు అమరులయ్యా రని 14 మంది బీహార్, జార్ఖండ్‌కు చెందిన వారు కాగా 23 మంది తెలం గాణ ప్రాంతం వారు, 281 మంది ఛతీస్‌ఘడ్‌లోని దండకారణ్యం, మరో 9 మంది ఆంధ్ర, ఒడిస్సా స్పెషల్‌జోన్, 8 మంది మహరాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, ఎంఎంసీ సభ్యులు 20 మంది ఒడిస్సా.. **వివరాలు 2వ పేజీలో...**

2వ పేజీలో...

## ఆయిల్ పామ్ తోటల్లో డ్రిప్ సౌకర్యం యుద్ధ ప్రాతిపదికన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, జూలై 15, ప్రభాత వార్త : ఆయిల్ పామ్ తోటల్లో డ్రిప్ సౌకర్యం యుద్ధ ప్రాతిపదికన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, ఆయిల్ పామ్ సాగు, డ్రిప్ సౌకర్యం ఏర్పాటుపై సంబంధిత అధికారులతో మంగళవారం సాయంత్రం సమీక్షించారు.

ఆగస్టు 15 నాటికి ఆయిల్ పామ్ ప్లాంటేషన్ .. నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలి

కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆయిల్ పామ్ పంట సాగు, డ్రిప్ సౌకర్యం ఏర్పాటుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

# అధికారులకు కానరాని బహుళ అంతస్తు...

- దర్జాగా మూడంతస్తుల నిర్మాణం.. లిఫ్టు ఏర్పాటు
- గల్లీ రోడ్డు ఆక్రమించుకొని మరీ నిర్మాణం
- నిద్రావస్థలో సంబంధిత అధికారులు
- అధికారులకు లక్షల్లో ముడుపులు..?





**కొత్తగూడెం, జూలై 15 – ప్రభాతవార్త:**

"హవ్వా... ఏంటి... ఇంత భారీగా నిర్మాణం జరుగుతున్నా... ఒకటి కాదు రెండు కాదు... ఏకంగా మూడు అంతస్తుల నిర్మాణం పూర్తి చేశారు... అయినా అధికారులకు కనపడటం లేదు... అది కూడా బఫర్ జోన్‌లోనే ఉంది... పక్కనే ముర్రేడు వాగు కాలువ కూడా ఉంది... దాన్ని కూడా ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇది సరిపోదన్నట్టు ఏకంగా ఆ స్థలం ముందు ఉన్న రోడ్డును సైతం ఆక్రమించుకొని గోడ నిర్మించుకున్నారు... అయినా కానీ సంబంధిత అధికారుల కళ్లకు కనిపించడం లేదా..? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.." ముడుపులు ఇచ్చిన వారికి ఒక న్యాయం... ఇవ్వలేని నిరుపేదలకు మరొక న్యాయమా అంటూ ప్రజలు నిలదీస్తున్నారు... ఇది జిల్లా కేంద్రమైన కొత్తగూడెం సమీపంలోని లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ పంచాయతీలో జరుగుతున్న దారుణం. అధికారులు సైతం నోటీసులు ఇచ్చి నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. బఫర్ జోన్‌లో బహుళ అంతస్తు నిర్మాణం అంటూ వార్తా పత్రికలో కథనం ప్రచురించినా కానీ అదికారుల్లో ఎలాంటి చలనం లేకుండా పోయింది... అధికారులు కళ్లుమూసుకొని అక్రమార్కులకు ఊ..కొడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

**దర్జాగా మూడంతస్తుల నిర్మాణం.. లిఫ్టు ఏర్పాటు...**

అసలు అన్ని అనుమతులు ఉన్న వారు కూడా ఇంత దర్జాగా బిల్డింగ్ నిర్మాణం చేపట్టరు... అయితే దీనిపై స్థానికులు ఫిర్యాదులు చేశారు... అధికారులు కూడా ఐదు సార్లు నోటీసులు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారు... అయినా కానీ నిర్మాణం ఆగడం లేదు. ఏకంగా మూడంతస్తుల భవంతిని నిర్మించడంతో పాటు లిఫ్టును కూడా ఏర్పాటు చేసుకున్నారు. ఇంత ఆర్భాటంగా, హంగులతో బిల్డింగ్ నిర్మిస్తుంటే అన్ని అధికారాలు ఉండి కూడా ఏం చేయలేని నిస్సహాయ స్థితిలోఅధికారులు కొట్టుమిట్టాడుతున్నట్లు ఆరోపనలు వస్తున్నాయి. అయితే అసలు బఫర్ జోన్‌లో అనుమతులు ఇవ్వకూడదు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నిర్మాణం జరుగుతుందా లేదా అని పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉన్నా కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు.

**నిద్రావస్థలో సంబంధిత అధికారులు**

శ్రీనగర్‌కాలనీలో పక్కనే ముర్రేడువాగు ఉంది. అయితే వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఆ సమయంలో ఈ భవనానికి, అందులో ఉన్న వారికి ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారంటూ స్థానికులు ప్రశ్నిస్తుంటే అధికారులకు మాత్రం అవేమీ పట్టనట్లుగా నిద్రావస్థ వ్యవహరిస్తున్నారు. సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శిని అడిగితే ఈ బిల్డింగ్ నిర్మాణం ఆపమని ఐదు సార్లు నోటీసులు ఇచ్చామని చెప్తున్నారే తప్ప ఒక్కసారైనా నిర్మాణ పనులను ఎందుకు అడ్డుకోలేదంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎందుకంటే అధికారులకు లక్షల్లో ముడుపులు ముట్టాయని పలువురు చెప్పుకుంటున్నారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి...

– డయల్ 100కు త్వరితగతిన స్పందించి బాధితులకు అండగా నిలబడాలి – నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైం, జూలై 15 – ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ... ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరితగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో పతకాలు పొందిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని అభినందించారు. వర్టికల్స్ వారీగా ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తోటల్లో డ్రిప్ సౌకర్యం యుద్ధ ప్రాతిపదికన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిఆగస్టు 15 నాటికి ఆయిల్ పామ్ ప్లాంటేషన్ .. నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలి**

**కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆయిల్ పామ్ పంట సాగు, డ్రిప్ సౌకర్యం ఏర్పాటుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, జూలై 15,( ప్రభాత వార్త ) :** ఆయిల్ పామ్ తోటల్లో డ్రిప్ సౌకర్యం యుద్ధ ప్రాతిపదికన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, ఆయిల్ పామ్ సాగు, డ్రిప్ సౌకర్యం ఏర్పాటుపై సంబంధిత అధికారులతో మంగళవారం సాయంత్రం సమీక్షి     ంచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.జిల్లాలో ప్రస్తుత సీజన్ లో ఇప్పటి వరకు 4472 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగుకు పరిపాలన అనుమతులు మంజూరు చేసామని, 2522 ఎకరాలలో మొక్కలు నాటితే 931 ఎకరాలలో మాత్రమే డ్రిప్ ఏర్పాటు కావడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.ఆయిల్ పామ్ సాగుకు మొక్కలు నాటిన తర్వాత డ్రిప్ ఏర్పాటు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, వారం రోజులలో పురోగతి కనిపించని పక్షంలో వేరే కంపెనీలకు అవకాశం కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆగస్టు 15 నాటికి జిల్లాకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలని, ఆయిల్ పామ్ ప్లాంటేషన్ తో పాటు డ్రిప్ ఏర్పాటుకు సమాంతరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. జిల్లాలో పెరుగుతున్న విస్తీర్ణం అనుగుణంగా ఒకే కంపెనీపై ఆధారపడకుండా పలు కంపెనీల ద్వారా త్వరగా మన రైతుల పొలాల్లో డ్రిప్ సౌకర్యం ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ రైతులకు అవసరం ఉన్న చోట విద్యుత్ లైన్స్ షిఫ్టింగ్ పనులు వేగవంతం చేయాలని అన్నారు. విద్యుత్ లైన్ షిఫ్టింగ్ కోసం రైతులు డబ్బులు చెల్లించిన సత్వరమే పని జరిగేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, హార్టికల్చర్ అధికారిణి అనిత, ఏడిఏ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



2025 जुलाई 28 तिंधि 3 आगस्त एवना शहीद स्मारक सप्ताह तुन लड़ाकु जोश संगे मानेमायकाल!

पार्टी, पीएलजीए, संयुक्त मोर्चा तुन, क्रांतिकारी आंदोलन तुन बचा कियाकाल!

व्यापक जनता तुन वर्ग संघर्ष, गेरिल्ला युद्ध ते संगठित कीसोरे कगार युद्ध तुन विफल कीयाकाल!!

जीवता कामरेड्स ओसो जनता,

ब्राह्मणीय हिंदुत्व फासीवादी भाजपा ता केंद्र, राज्य सरकारकु, लूटी वर्ग ता दूसरा राजनीतिक पार्टिंग ना राज्य सरकारकु मिलेमासि हल्ला केव साल तिंधि ताकि कीसोरे मत्ता प्रति क्रांतिकारी कगार युद्ध बीच ते इद 28 जुलाई संस्मरण सप्ताह तुन मानेमायमंताम. कगार हमला ते मनवा पार्टी ता महा सचिव कामरेड बसवाराज (बीआर दादा) संगेने ओसो 4 जन सीसी कामरेड्स, 15 जन राज्य कमेटी स्तर ता कामरेड्स किन, दूसरा कामरेड्स किन नुकसान अत्ता समय ते इद संस्मरण सप्ताह तुन मानेमायामंताम. दुनियाते समाजवाद–साम्यवाद तुन निष्पिकीयना लक्ष्य संगे साम्राज्यवाद संगे, दलाल नौकर शाही पूंजीवादी, सामंती वर्ग तोरा संगे लड़ेमासोरे जीवा हीत्ता कामरेड्स सुरता ते ताकि कीयना 28 जुलाई शहीदीरा संस्मरण सप्ताह मौका ते शहीदीरा आशय किन पूरा कीयकोम इजि दृढ संकल्प संगे किरिया कीयना क्रांतिकारी परंपरा तुन पालन कीयामंताल.

भारत क्रांति ता महान नेतल, मना पार्टी ता संस्थापक नेतलोर, गुरुजीर शहीद कामरेड्स चारुमजुंदार, कामरेड कन्हय चटर्जी तय कीत्ता दीर्घकालीन जन युद्ध ता हरदे आंदोलन तुन ताकि कीसोरे हल्ला एक साल ते देश ते लगभग 357 कामरेड्स शहीद अत्तोर. तैना लोपा 136 महिला कामरेड्स मंतोर. 31 मुल नाहकुना जनता मंतोर.

शहीदीरा लोपा बीहार, झारखंड राज्य कुने 14 मुल, तेलांगाणा ते 23 मुल, डीके ते 281 मुल, एओबी जोन ते 9 मुल, एमएमसी जोन ते 8 मुल, ओड़िशा ते 20 मुल, पश्चिम घाटि ते वेरोर, पंजाब ते वेरोर मंतोर. शहीदीरा लोपा झूठी मुठभेड़ कने 80 मुल, घेराव हमलांग ने 269, दुर्घटना ते वेरोर शहीद अत्तोर.

అమరవీరుల వారోత్సవాన్ని

# ఘనంగా నిర్వహించాలి

- ఏడాదిలో 357మంది కామ్రేడ్‌లు అమరులయ్యారు
- వీరిలో 136 మంది మహిళలు,31 మంది విప్లవకారులు
- అమరవీరుల త్యాగాలు వృధాకావు
- మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ పేరిట సంచలన లేఖ విడుదల

**చర్ల, ప్రభాతవార్త :**

మావోయిస్టులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో యేడాదికాలంలో 357 మంది కామ్రేడ్‌లు అమరులయ్యారని, వీరిలో 136 మంది మహిళలు, 31 మంది విప్లవకారులు అమరులయ్యారని 14 మంది బీహార్, జార్ఖండ్‌కు చెందిన వారు కాగా 23 మంది తెలంగాణ ప్రాంతం వారు, 281 మంది ఛత్తీస్‌ఘడ్‌లోని దండకారణ్యం, మరో 9 మంది ఆంధ్ర, ఒడిస్సా స్పెషల్‌జోన్, 8 మంది మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఎంఎంసీ సభ్యులు 20 మంది ఒడిస్సా ప్రాంతానికి చెందిన వారు కాగా ... పశ్చిమ కనుమలో పంజాబ్ ప్రాంతాలకు చెందిన వారు ఇద్దరు ఉన్నారని అన్నారు. నలుగురు సహచరులు అనారోగ్యంతో చనిపోగా ... ఒకరి ప్రమాదంలో, 80 నకిలీ ఎన్‌కౌంటర్‌లో, 269 మంది భద్రతా బలగాలు చుట్టుముట్టిన కాల్పుల్లో మరణించారని మావోయిస్టు కేంద్రకమిటీ పేరిట లేఖ విడుదల కావడం సంచలనం కలిగించింది. మావోయిస్టు ఉద్యమ నిర్మాతలు చార్ మజుందార్, కన్హైచటర్జీలను స్మరిస్తూ ప్రతి ఏడాది జూలై 28 నుంచి ఆగష్టు 03 వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహించడం పరిపాటి. మావోయిస్టులపై ప్రస్తుతం ఉన్న నిర్బంధాలను అధిగమిస్తూ కేంద్ర కమిటీ నుంచి కింది స్థాయి కమిటీల వరకు మొత్తం పార్టీ శ్రేణులు వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని పిలుపునివ్వడం ప్రధాన అంశం. గడిచిన ఒకటిన్నర సంవత్సర కాలంలో బీజేపీ ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజు సారయ్య మరియు మరో ముగ్గురు సెంట్రల్ కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీకు చెందిన 15 మందిని కోల్పోయామని తెలిపారు. కామ్రేడ్ బసవరాజు సారయ్య 51 సంవత్సరాల విప్లవ జీవితంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో ఎంతో కృషి చేశారని అన్నారు. వీరితో పాటు కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ వివేక్, కామ్రేడ్ చలపతి (రామచంద్రరెడ్డి), గాజర్ల అశోక్ సేవలను కొనియాడారు. రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మధు, కామ్రేడ్ రూపేష్, కామ్రేడ్ నీతి, పొట్టెం గోపె, ,కామ్రేడ్ కార్తీ, కామ్రేడ్ దస్రు, కామ్రేడ్ చైతే, వీరందరూ వివిధ హోదాల్లో పనిచేస్తూ ఆదివాసీలు, నిరుపేదలు, నిరుపేద వర్గాల సమస్యల పట్ల ఎనలేని పోరాటాలు చేశారని అన్నారు. మావోయిస్టు ఉద్య ప్రస్తానంలో ఏదాదికాలంలో అనేక ఆటుపోట్లను పార్టీ ఎదుర్కొందని, వారి అమరుల ఆదర్శాలను ముందుకు తీసుకుని వెళ్తా, వారి త్యాగాలను ఉన్నతండగా నిలబడతాం, లొంగిపోవడాన్ని విప్లవద్రోహాన్ని వ్యతిరేకంలని, పీడి త ప్రజల ప్రాణాలను కాపాడుకోవడానికి ధృడంగా పోరాడుతూ .. ముందుకు సాగాలని, ఆపరేషన్ కగార్‌ను విఫ్లం చేయ మావోయిస్టు గెరిల్లా యుద్ధ నియమాలను సృజనాత్మకంగా అన్వయించుకుంటూ అనావసర నష్టాలను నివారించుకుని, మారిన పరిస్థితులకు అనుగుణంగా గెరిల్లా యుద్ధాన్నా ముందుకు తీసుకుని వెళ్ళాలని, సామ్రాజ్యవాద, ప్రజావ్యతిరేక పెట్టుబడిదారి భూస్వామ్య వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేస్తూ ప్రజాపునాదిని పెంచుకోవాలని, నూతన ప్రజాస్వామ్య విప్లవం వర్ధిల్లాలని మావోయిస్టు కేంద్ర కమిటీ పేరిత వెలువడిన 22 పేజీలసారాంశంలోని ముఖ్య ఘట్టాలను పుర్కొడనం జరిగింది.

## ఇన్ఫార్మర్ నెపంతో ఇద్దరిని హత్యచేసిన మావోయిస్టు

**చర్ల,జులై15,( ప్రభాతవార్త )**

చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా ఫరాస్ గఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇన్ఫార్మర్ నెపంతో ఇద్దరు విద్యా రాయభారులు (టీచర్ల )ను మావోయిస్టులు హతమర్చారు.మృతదేహాలను పీలూరు గ్రామ అటవి ప్రాంతంలో పోలీసులు కనుగొన్నారు.వీరిలో వినోద్ మాడే అను ఉపాధ్యాయుడిని  గ్రామస్తులు గుర్తించగా మరొకరి గురించి ఆరా తీస్తున్నారు.కాగా ఈ సంఘటనపై పోలీసులు అధికారికంగా ఎటువంటి ప్రకటన చెయ్యలేదని సమాచారం.

## సీపీఐ మండల కమిటీ సభ్యుడు మృతి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం మంగువాయిబాడువా గ్రామానికి చెందిన సీపీయం పార్టీ మండల కమిటీ సభ్యుడు కల్లూరి వీరభద్రం (40) మంగళవారం మృతిచెందాడు. మృతుడు వీరభద్రం ట్రాక్టర్ నడుపుకుంటూ మంగువాయిబాడువా వెళ్తున్న క్రమంలో అపస్మారక స్థితిలోకి వెళ్ళి ట్రాక్టర్ పక్కన పడిపోయాడు. దీంతో ఇది గమనించిన స్థానికులు 108 ద్వారా చికిత్స నిమిత్తం భద్రాచలం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. అందరితో మంచిగా ఉంటూ ఆ గ్రామపంచాయతీలో ప్రజాప్రతినిధిగా పనిచేసి ఇలా అకాల మృతిచెందడం పట్ల పలువురు దిగ్భ్రాంతిని, సంతాపాన్ని తెలిపారు.



## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని సున్నంబట్టి గ్రామం నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను గ్రామస్తులు పట్టుకున్నారు. సమాచారం తెలుసుకున్న దుమ్ముగూడెం తహసిల్దార్ ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకుని అక్రమంగా ఇసుక తోలుతున్న ట్రాక్టర్ యజమానికి జరిమానా విధించారు. అక్రమంగా ఇసుక తోలకాలు చేపడితే చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ హెచ్చరించారు.



## నేరాలు-దారుణాలు

## అనుమతి లేని నిల్వ ఉంచిన ఇసుక ర్యాంపులను సీజ్ చేసిన అధికారులు.!

**తిరుమలాయపాలెం, జూలై 15(ప్రభాతవార్త) :**



ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం ముజాహిద్ పురం గ్రామంలో మంగళవారం పోలీస్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు ఇసుక ర్యాంపులను సీజ్ చేశారు. ఈ మేరకు అధికారులకు స్థానిక ప్రజల నుండి వచ్చిన సమాచారం మేరకు, అనుమతి లేకుండా ఇసుకను నిల్వ ఉంచిన ప్రదేశాలను గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు. సీజ్ చేసిన ఇసుక దంపులపై దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అనుమతి లేకుండా ఇసుకను నిల్వ ఉంచిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఇసుకను సీజ్ చేసిన వారిలో డిప్యూటీ తాహసిల్దార్ జి.సుధీర్ తిరుమలాయపాలెం రెండవ ఎస్సై రామలింగారెడ్డి వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పూలమ్మతల్లి పండుగ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో వెలసిన గ్రామదేవత అయిన పూలమ్మతల్లి పండుగ మహోత్సవాన్ని గ్రామస్తులు, భక్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి లక్ష్మీనగరంలో ఉన్న కొలువై ఉన్న గ్రామదేవతలు మరిడమ్మ, పూలమ్మ, ముత్యాలమ్మ, అమ్మవార్ల జాతరలకు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గత రెండు రోజుల క్రితం మరిడమ్మ అమ్మవారి జాతరను నిర్వహించగా ... మంగళవారం పూలమ్మతల్లి పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలో ఊరేగింపుగా వెళ్తూ అఖండ జ్యోతిని ఊరేగిస్తూ స్థానిక చెరువు వద్ద ఉన్న పూలమ్మ తల్లి చెట్టు వద్ద పూజలు నిర్వహించారు. అనేకమంది భక్తులు జాతరలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ అధ్యక్షుడు బుట్ట శ్రీనివాసరెడ్డి, సభ్యులు హరిబాబు, పోతుల వెంకటేశ్వరరావు, కృష్ణారెడ్డి, అప్పన్న, తాతారావు, అంజి, రాము, రాంబాబు, సుధాకర్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనేతరుల అక్రమ కట్టడాలను తక్షణమే తొలగించాలి -ఏఎస్పీ

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



గిరిజనేతరుల అక్రమ కట్టడాలను తక్షణమే తొలగించాలని మంగళవారం రోజున ఆదివాసి సంక్షేమ పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. 03/02/1970 తర్వాత భద్రాచలం ఐటీడీఏ పరిధిలోనికి అక్రమంగా వలసలు వచ్చిన గిరిజనేతరుల ఇళ్లను, బహుళ అంతస్తులను, హోటలను మరియు వ్యాపార సముదాయాలను ఎల్‌టీఆర్ చట్టం ద్వారా వెంటనే కూలగొట్టడానికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు వాగబోయినా చంద్రయ్య దొర, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బట్ట కనకరాజు, జిల్లా జాయింట్ సెక్రటరి సొందె మల్లుదొర, బాడిస నాగరాజు, తెల్లం సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**పినపాక ప్రభాతవార్త జూలై 15:**

వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని గోపాలరావు పేట గ్రామానికి చెందిన సాంబశివరావు మంగళవారం గడ్డిమందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పినపాక ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యులు సలహా మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులుమణుగూరు 100 పడకల ప్రభుత్వ వైద్యాశాలకు తరలించారు.

## గొత్తికోయ గ్రామాల్లో మావోయిస్టు ఆత్మ పరిరక్షణ కరపత్రాలు


**కొత్తగూడెం క్రైం, జూలై 15 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం 2టౌన్ పరిధిలోని గుత్తి కోయ గ్రామలైన పాలేవాగు, జగ్గారం, గడ్డిగుప్ప, మద్రిగూడెం గ్రామ శివారులలో ఉదయం మావోయిస్టు ఆత్మ పరిరక్షణ ప్రజా ఫ్రంట్ కరపత్రాలు వెలిశాయి. సిద్ధాంతం కోసం అడవి పాలైన అన్నల్లారా, అక్కల్లారా, మీరు నమ్మిన సిద్ధాంతం సామాన్యునికి ఆశాకిరణం ఎన్నడైంది. మీకు ఎదురైన సవాళ్ళు, తద్వారా వచ్చే పరిణామాలు విశ్లేషిస్తే మీకు ఆత్మసంతృప్తిని మిగిల్చిందేంది. ఆత్మసంతృప్తి లేని ఆత్మగౌరవంతో ముందుకు పోతున్న మీ 40 ఏండ్లనాటి ఉద్యమ బాట ప్రజాదరణ లేక మోడుబారిన బీడు భూమిలాగా అయ్యింది. మావోయిస్టు అగ్ర నాయకుల్లారా, ఇకనైనా మీ కాలం చెల్లిన సిద్ధాంతాన్ని వీడి, కాలానుగుణంగా మారిన ప్రజల జీవన విధానంలో పాత్రులు కండి. అడవిని వీడి ప్రజల్లోకి రండి ప్రజాస్వామ్య గొంతుక కండి ఆయుధాలు మనకొద్దు ప్రజామోద మార్గమే మనకు ముద్దుఆయుధాలు వీడండి జనజీవన స్రవంతిలోకి రండి. మీ మేధస్సును ప్రజల అభివృద్ధికి ఉపయోగించండి. ఈ విధంగా కరపత్రంలో ముద్రించి ఉన్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు కరపత్రాలపై ఆరా తీస్తున్నారు.









# కొండరెడ్ల గిరిజన సంక్షేమమే ఐటిడిఏ లక్ష్యంగా పనిచేస్తున్నాం

**-వారి జీవనోపాధికి ప్రత్యేక ప్రణాళికల రూపొందించి అమలు చేస్తున్నాం**

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

మారుమూల ప్రాంతాలలో నివసించే కొండ రెడ్ల గిరిజన సంక్షేమమే లక్ష్యంగా అన్ని మౌలిక వసతులు కల్పించి వారి జీవనోపాధికి ప్రత్యేక ప్రణాళికల రూపొందించి అమలు చేస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటీడీఏ ఏజెన్సీ ఏరియా పరిధిలోని గిరిజన తెగల అధ్యయన బృందం పివిటిజి గ్రామాలలో నివసిస్తున్న కొండ రెడ్ల గిరిజన కుటుంబాల సంక్షేమం కొరకు భద్రాచలం ఐటీడీఏ ద్వారా కల్పిస్తున్న సంక్షేమ పథకాల గురించి అధ్యయనం చేయడానికి వచ్చిన గిరిజన బృందం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉట్నూర్ ఐటీడీఏ ఏజెన్సీ ఏరియా పరిధిలో నివసిస్తున్న కొలమ్ గిరిజన తెగకు సంబంధించిన గ్రామాలు మరియు ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రాజెక్ట్ అధికారికి విన్నవించారు. అనంతరం పీవో మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో నివసించే కొండ రెడ్ల గిరిజన కుటుంబాలకు ఐటీడీఏ ద్వారా అనేక పథకాలు అందిస్తున్నామని, ముఖ్యంగా విద్య, వైద్యం గ్రామాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విద్య బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టి చాలా వరకు ఫలితాలు సాధించామని, పదవ తరగతి చదువు పూర్తి అయిన విద్యార్థుల కొరకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం రూపొందించి వారికి అవగాహన కల్పించామని, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ ఇదేతరహా కార్యక్రమాలను అన్ని ఐటీడీఏలలో నిర్వహించే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. గిరిజన రైతులకు కరెంటు మోటార్లు, ఆయిల్ ఫాం సాగు, చేపల చెరువులు, బోర్లు, కమ్యూనిటీ హాల్ లు, తేనెటీగల స్పిన్నర్లు, టెంట్ హౌస్ లు, తేనెటీగల పెంపకంలో శిక్షణ, అగరబత్తుల తయారీలో శిక్షణ, వెదురుతో కల ఖండాలు తయారు చేసే



శిక్షణ అందిస్తున్నామని, గిరిజన మహిళా సంఘాలకు సబ్బులు, షాంపూలు, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్డు, కంది పప్పుకు సంబంధించిన యూనిట్లు నెలకొల్పి వారికి మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని, గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా నేటితరం గిరిజన పిల్లలకు తెలిసే విధంగా ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేశామని, అన్ని తెగలకు సంబంధించిన సాంప్రదాయక వస్తువులు మ్యూజియంలో పొందుపరిచామని, త్వరలో కొండారెడ్డి లు, కోయ, లంబాడా, నాయక్ పోడ్ గిరిజన తెగల గోత్రాలు మరియు వారి ఇలవేల్పులకు సంబంధించిన అంశాలను స్టోరీల రూపంగా బుక్లెట్ ముద్రించి ఆగస్టు 9న ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని అధ్యయనం బృందం సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, పివిటిజి అధికారి రాజారావు, అధ్యయనం బృందం సభ్యులు ఆత్రం ముకుందరావు, కుడిమేత తిరుపతి, మర్సుకోల బాబురావు, ఏకం వసంతరావు, సిడం భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.

# తాత బాటలో మనవడు..

**-వెంకటాద్రి ఆశయాలకు అణుగుణంగా నడవడిక**
**-ఏజన్సీ ప్రాంతానికి మరిన్ని సేవలు అందించాలి**
**-వెంకటాద్రి 39వ వర్ధంతిలో వక్తలు**

చర్ల,జులై 15,( ప్రభాతవార్త ) : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు తామరపత్ర గ్రహీత కీర్తిశేషులు చింతలచెర్వు వెంకటాద్రి ఏజన్సీ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషిచేసారని ఆయన ఏవిధంగా అయితే సేవలు అందించారో అదే విధంగా ప్రజలకు తనకు తోచిన సాయాన్ని అందిస్తూ తాతకు తగ్గ మనవడు అనిపించుకుంటున్నాడు మన సిహెచ్.సతీష్ ( హైకోర్ట్) అడ్వకేట్ అని ప్రముఖులు కొనియాడారు. స్థానిక శైలజా విహార్ లో వెంకటాద్రి 39వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మొదట స్థానిక లైబ్రేరియన్ ఆవరణలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అక్కడ నుండి రైసుపేట ( రాళ్లగూడెం )లోని ద్యాగస్థలి శ్రద్ధా ంజలి ఘటించారు. అనంతరం జరిగిన సభను ఉద్దేశించి పలువురు వక్తలు ఆయన సేవల ను కొనియాడారు. వృత్తి రిత్యా ఎంత బిజీ ఉన్న తాత తండ్రి సివికే రావు ఆశయాలకు అనుగుణంగా మన సతీష్ పనిచేయడం ఈ ప్రాంతానికి ఎంతో



మేలుఅని అన్నారు. తాను చేపట్టిన వృత్తి తన వివిధ సమస్యలతో తన దగ్గరకు వచ్చే వారికి న్యాయ సలహాలు ఇస్తూ అవసరం అయితే వారి తరుపున కేసులు వాదిస్తూ వారికి న్యాయం చేస్తున్నారని అదే విధంగా ఈ ప్రాంత అభివృద్ధికి మాజీ రాజ్యసభ సభ్యుడు కేవిపీ రామచంద్రరావు నిధులు సుమారు కోటి రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేసి చూపించి ఆనాడే ఔరా అనిపించారు. విద్యార్థులకు వితంతవులకు నిరుపేదలకు ఆదివాసీలకు సేవ చేయడంతో ఎంతో అభినందనీయం అని ఈ ప్రాంత ప్రజలకు మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహి ంచాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చింతూరి వెంకట్రావు, సత్యనారాయణ పురం మాజీ సొసైటీ చైర్మన్ రాజు, బండారు రామకృష్ణ, తడికల లాలయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీను, చీమలమర్రి మురళీ, కొత్తపల్లి రామాంజనేయులు, బాస్కర్ రెడ్డి ,మురళీ, చీమకుర్తి భద్రం, బత్తుల శ్రీను, కిషోర్, పండు తదితరులు పాల్గొన్నారు.




## అడిషనల్ డీఎంహెచ్ఓగా బాధ్యతలు చేపట్టిన బి.సైదులు



భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలోని మెడికల్ విభాగంలో అడిషనల్ డీఎంహెచ్ఓగా బి.సైదులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ గా పనిచేస్తున్న ఆయనను పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ రవీంద్ర నాయక్ సోమవారం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన పదోన్నతి పై భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంనకు అడిషనల్ డీఎంహెచ్వో గా ఇంతకాలం అడిషనల్ డిఎంహెచ్వో గా పని చేసిన చైతన్య నుండి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మరియు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావును మర్యాదపూర్వక ంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య, ప్రోగ్రాం అధికారి రాము తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తిదారు సంస్థగా బూర్గంపహాడ్ పి.ఎ.సిఎస్ ఎంపిక

బూర్గంపహాడ్, జూలై 16, ప్రభాత వార్త: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 11 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఎంపికయ్యాయి. వాటిలో బూర్గంపహాడ్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఎంపికైంది. ఈ సందర్భంగా బూర్గంపహాడ్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘానికి మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నందు సహకార, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా కార్యాలయం స్టేషనరి నిమిత్తం మూడు నెలలకు



రూ.3,16,000 చెక్కును సొసైటీ అధ్యక్షులు బిక్కసాని శ్రీనివాసరావు, సెక్రటరీ బత్తిన వెంకట ప్రసాద్ ల చేతికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారు సంస్థగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. స్థానిక రైతులకు ఎక్కువ మొత్తంలో రుణాలు అందించేందుకు ఉపయోగపడుతుంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు ఉత్పత్తిదారు సంస్థ పథకంలో రైతుల వద్ద నుండి రైతు ఉత్పత్తిదారు సంస్థ షేర్ ధనం వసూలు చేసినట్లయితే దానికి అదనంగా ఈక్విటీ గ్రాంట్ ను అందిస్తుందని తెలిపారు.. ప్రాజెక్ట్ రుణాలకు 2 కోట్ల వరకు క్రెడిట్ గ్యారెంటీ సౌకర్యం, రైతు ఉత్పత్తిదారు సంస్థల ఆర్థిక స్థావరాన్ని బలోపేతం చేయడానికి, వ్యాపార అభివృద్ధికి వారి క్రెడిట్ యోగ్యతను పెంచడానికి ఈ సంస్థ రూపొందించబడింది అని వివరించారు.

## ఆటో డ్రైవర్లకు ఆంధ్ర పోలీసుల అవగాహన

**-పలు సూచనలు చేసిన ఎటపాక ఎస్సై అప్పలరాజు**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీ తా రా మ రా జు జిల్లా ఎటపాక మండల పోలీసు స్టేషన్లో ఎస్సై గా విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై అప్పలరాజు కూతవేటు దూరంలో గల భద్రాచలం పట్టణంలోని ఆటో కార్మికులకు పలు అంశాలపై అవగాహన కల్పిచారు. మంగళవారం ఆటో జేఏసీ అధ్యక్షుడు మర్మం శంకర్ ఆధ్వర్యంలో జరిగిన జరిగిన కార్యక్రమంలో ఎస్సై అప్పలరాజు మాట్లాడుతూ .. ఆంధ్ర నుంచి తెలంగాణ వస్తున్న ప్రయాణికుల పట్ల ఆటో డ్రైవర్లు మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ లు కలిగి ఉండాలని, అదేవిధంగా ఎవరైనా మాదకద్రవ్యాలు, గంజాయి వంటిని సరఫరా చేస్తున్నట్లు అనుమానం వస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. ముందుగా మర్మం శంకర్ ఎస్సై కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కాలం చెల్లిన సిద్ధాంతాలు విడనాడండి

**-మావోయిస్టు ఆత్మపరిరక్షణ ప్రజాఫ్రంట్ పేరుతో వెలసిన పోస్టర్లు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : సిద్ధాంతాల కోసం అడవి పాలైన అన్నలారా .. మావోయిస్టు అగ్రనాయకుల్లారా ఇకనైనా మీ కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడి కాలానుగుణంగా మారిన ప్రజల జీవన విధానంలో పాత్రులు కండి అంటూ మావోయిస్టు ఆత్మపరిరక్షణ ప్రజాఫ్రంట్ తెలంగాణ పేరిట దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాల కూడలి వద్ద కరపత్రాలు, ఫ్లెక్సీలు



వెలిసాయి. మండల పరిధిలోని సీతానగరం, బండిరేవు, పర్ణశాల, ములకపాడు తదితర గ్రామాల కూడలి వద్ద ఈ కరపత్రాలు, ఫ్లెక్సీ లు వెలిసాయి. అన్నలారా మీరు నమ్మిన సిద్ధాంతం సామాన్యుడికి ఆశాకిరణం ఎన్నడైంది. ఎదురైన సవాళ్ళు తద్వారా వచ్చే పరిణామాలు విశ్లేషిస్తే



మీకు ఆత్మ సంతృప్తిని మిగిల్చిందే ఏంది ? అంటూ అందులో పేర్కొన్నారు. అడవిని వీడి ప్రజల్లోకి రండి .. ప్రజాస్వామ్య గొంతుక కండి... ఆయుధాలు మనకొద్దు, ప్రజామోద మార్గమే మనకు ముద్దు ... ఆయుధాలు వీడండి జనజీవన స్రవంతిలోకి రండి ... మీ మేదస్సు ను ప్రజల అభివృద్ధికి ఉపయోగించండి ... అంటూ అందులో పేర్కొన్నారు.

## ఫిజియోథెరపి శిభిరాన్ని సద్వినియోగం చేసుకోండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమగ్ర శిక్ష అభియాన్ భవిత ఫిజియోథెరపి శిభిరాన్ని దుమ్ముగూడెం మండలంలోని దివ్యాంగులైన పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్కుమార్ తల్లిదండ్రుల పిల్లలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో శిథిలావస్థలో ఉన్న రెవెన్యూ గెస్ట్హౌస్ను ఉన్నతాధికారుల అనుమతితో మరమ్మత్తులు చేపట్టారు. ఆ రెవెన్యూ గెస్ట్హౌస్ తాత్కాలికంగా దివ్యాంగుల పిల్లల కోసం ప్రతి మంగళవారం నిర్వహించే ఫిజియోథెరపీ క్యాంపును ఐఈఆర్టీసీ సిబ్బంది ప్రారంభించారు. ప్రతి మంగళవారం దివ్యాంగుల పిల్లలకు ఫిజియోథెరపి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పిల్లలకు తెలిపారు. లక్ష్మీనగరంలో ఉన్న రెవెన్యూ గెస్ట్హౌస్ వద్ద ప్రతి మంగళవారం ఫిజియోథెరపీ క్యాంపులను తాత్కాలికంగా నిర్వహిస్తున్నట్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీసీ సిబ్బంది రాగిని, కనకనాగు, పలువురు దివ్యాంగులైన పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## బూత్స్థాయి అధికారులకు శిక్షణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలోని బూత్ స్థాయి అధికారులకు మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాల నందు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో ఎలక్షన్ కమీషన్ నూతనంగా ప్రవేశపెట్టిన ఓటర్ నమోదు యాప్పై అధికారులకు శిక్షణ కల్పించారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల సవరణ, మృతిచెందిన వారి పేర్లు తొలగింపు తదితర అంశాలను అందులో పొందుపరిచే విధానంపై విక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్రావు, డిప్యూటీ తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, బూత్ లెవెల్ అధికారులు (బీఎల్వో)లు, తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీలను వేధిస్తున్న ధరణిలోని పొరపాట్లు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : గతంలో ఉన్న ధరణి పోర్టల్లో ఉన్న పొరపాట్లు వల్ల ఆదివాసీ రైతాంగం అనేక ఇబ్బందుల పాలవుతున్నారని ఏవీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రేసు నారాయణమూర్తి అన్నారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద అధికారులను కలిసిన అనంతరం వారు మాట్లాడుతూ ... ధరణిలో వ్యవసాయ పట్టాదారు బుక్కులు అమలు చేయడంలో అనేక తప్పులు జరిగాయని, ఆ తప్పులు వలన భూమి ఒకరిది అయితే భూమి మరొకరిపేరు మీద రావడం, సర్వే నెంబర్లు ఒకరివి వేరొకరికి నమోదు కావడం, తండ్రి పేర్లు, భర్తల పేర్లు తప్పుడుగా నమోదు కావడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నామని, తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ వ్యవసాయ పనులకు దూరం అవుతున్నారని ఆయన దుయ్యబట్టారు. రైతులు ఎదుర్కొందున్న సమస్యలను ప్రభుత్వం అధికారులు త్వరిత గతిన పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవీఎస్పీ జిల్లా జాయింట్ సెక్రటరి సోందె మల్లుదొర, కొర్సా రామచంద్రయ్య, సీతారామయ్య, చరణ్, రాంప్రసాద్, రాజబాబు, బుర్రం ధర్మయ్య, రేసు పద్మ, పాయం రాజులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి డైరెక్టర్(పా)ను కలిసిన ఐఎన్‌టీయూసీ ప్రతినిధులు

## - కార్మిక సమస్యల పరిష్కారానికి వినతులు

కొత్తగూడెం, జూలై 15 - ప్రభాతవార్త:






ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నేతృత్వంలో ఐఎన్‌టీయూసీ ప్రతినిధి బృందం మంగళవారం సింగరేణి డైరెక్టర్ (పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్) గౌతమ్ పోట్రుని కొత్తగూడెం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక ప్రధాన సమస్యలపై చర్చ జరగ్గా, వాటి తక్షణ పరిష్కారాన్ని కోరారు. మారుపేర్ల సమస్య పరిష్కారంలో భాగంగా కార్మికుల పేర్ల మార్పుపై అనేక సంవత్సరాలుగా సమస్యలు నెలకొనడాన్ని గుర్తుచేస్తూ, తక్షణమే సర్క్యులర్ జారీ చేసి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మెడికల్ బోర్డుల నిర్వహణ లోపాలు: హయ్యర్ సెంటర్‌కు రిఫర్ అయిన కార్మికులకు కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం వల్ల జీతాలు నిలిపివేయబడి కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ బోర్డులను రెగ్యులర్‌గా నిర్వహించాలని కోరారు. తొలగించబడిన కార్మికులకు మరో అవకాశం కల్పించాలని, ఉద్యోగం నుండి తొలగించబడిన మైనింగ్ సిబ్బందికి (సర్దార్లు సహా) ఒకవేళ వన్ టైమ్ రీఎంప్లాయిమెంట్ అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. నైని బ్లాక్ కోసం ప్రత్యేక రిక్రూట్మెంట్‌లో భాగంగా ప్రస్తుతం ఇతర శాఖల నుండి నైని బ్లాక్‌కు పంపే ప్రక్రియను నిలిపివేసి, నైని బ్లాక్ కోసం ప్రత్యేకంగా రిక్రూట్మెంట్ చేపట్టాలని సూచించారు. కార్మికుల సమస్యల పట్ల డైరెక్టర్ గౌతమ్ పోట్రు సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, ప్రతి అంశాన్ని పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహారెడ్డి, ధర్మపురి, త్యాగరాజన్, జెట్టి శంకర్ రావు, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరావు, సెంట్రల్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఎంబీబీఎస్ (మెడికల్) విద్యార్హత ప్రవేశం కోసం దరఖాస్తుల ఆహ్వానం

రుద్రంపూర్, జూలై 15 - ప్రభాతవార్త:



సింగరేణి యాజమాన్యం విడుదల చేసిన సర్క్యులర్ నందు ఎంబీబీఎస్ (మెడికల్) విద్యార్హత కోర్సుకు సింగరేణి ఉద్యోగస్తుల కోటా (రిజర్వేషన్) నందు సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఎంబీబీఎస్ రామగుండం కాలేజీలో ఏడు సీట్లు ఖాళీగా ఉన్నాయని ఈ కాలేజీ కాళోజి నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్, వరంగల్, తెలంగాణ స్టేట్ కిందకు వస్తుందని సింగరేణి అధికారులు, ఉద్యోగుల పిల్లలు ఎంబీబీఎస్ (మెడికల్) విద్యారత కోర్స్ లో చేరుటకు దరఖాస్తులు కోరడమైనదని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తెలిపారు. దరఖాస్తు చేసుకునే యువతీ యువకులు ఈ అర్హతలు కలిగి ఉండాలి...1. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చే నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) నందు ఉత్తీర్ణులై ఉండాలి. 2. నీట్ పరీక్షలో సాధించిన ర్యాంక్ ఆధారంగా వారికి స్పాన్సర్షిప్ కల్పించడం జరుగుతుంది. 3. స్పాన్సర్షిప్ కేవలం సింగరేణి (అధికారుల, ఉద్యోగుల) పిల్లలకు మాత్రమే 4. సింగరేణి (అధికారుల, ఉద్యోగుల) పిల్లలు (మగ/ఆడ)అర్హులు. 5. ఉద్యోగస్తుల సౌకర్యార్థం ఈ మెడికల్ సీట్ కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు వారి సంబంధిత మైన్స్/ డిపార్ట్మెంటులలో సంప్రదించి తేదీ 25.07.2025 లోపు పంపించవలెనని తెలియజేశారు.

# సిగాచి కార్మికులకు న్యాయం చేయాలి

## - మరణించిన ప్రతి కుటుంబానికి కోటి రూపాయలు

## నష్టపరిహారం చెల్లించాలి...

కొత్తగూడెం టౌన్, జూలై 15 - ప్రభాతవార్త:




సంగారెడ్డి జిల్లాలో సిగార్ ఫార్మా పరిశ్రమలో జరిగిన దారుణమైన దుర్ఘటనలో మరణించిన కార్మిక కుటుంబాలకు, ఒక్కొక్కరికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, ఈ దుర్ఘటనకు కారణమైన వారిపై కఠినమైన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా చూడాలని కోరుతూ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘాల జేఏసీ పిలుపులో భాగంగా నేడు కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నాకు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే సత్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి జీలకర్ర పద్మ , టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ రావు మాట్లాడుతూ... సిగార్ ఫార్మా కంపెనీలో జరిగిన అతి పెద్ద ఫైర్ ఆక్సిడెంట్ వల్ల మరణించిన కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని ,కార్మికునికి కార్మిక కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, క్షతగాత్రులకు 50 లక్షలు చెల్లించాలని, గాయపడిన వారికి 15 లక్షల రూపాయలు చెల్లించి పూర్తి వైద్య సదుపాయాలు ఉచితంగా అందించే విధంగా యాజమాన్యం బాధ్యత వహించి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సంబంధిత పరిశ్రమల లో జరుగుతున్న రక్షణ పరికరాల ఏర్పాటులో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు ఆ పనిని చేయకుండా యాజమాన్యం చెప్పినట్లు గుడ్డిగా నమ్మడం వల్ల దుర్ఘటనలు చోటు చేసుకుంటున్నాయని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించి కార్మిక వర్గానికి సమాధానం చెప్పాలని వారు అన్నారు. సిగార్ ఫార్మా కంపెనీలో దుర్ఘటన జరిగిన సమయంలో వైద్య సదుపాయం కోసం కనీసం అంబులెన్సులు కూడా అందుబాటులో లేవని, వైద్యానికి సంబంధించినటువంటి రక్షణ చర్యలు తీసుకోలేదన్నారు. ప్రాథమిక విచారణలో బయటపడిన నేటికీ యాజమాన్యం బాధ్యత రాహిత్యంగా వ్యవహరించిందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ నాయకులు తులసీరామ్ రామ్ కోటి జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె మోచుల రమేష్ రాజ్యలక్ష్మి. చుక్కమ్మ. జు. వాణి, కృష్ణమూర్తి నారాయణ రాములు తదితరులు పాల్గొన్నారు

# 20న ఖమ్మం, భద్రాద్రి జిల్లాల బాక్సింగ్ టీమ్స్ ఎంపిక

## - బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్

కొత్తగూడెం, జూలై 15 - ప్రభాతవార్త:

వచ్చేనెల 6వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ లో జరగనున్న జాతీయ సబ్ జూనియర్స్ బాలురు, బాలికల పోటీలలో భాగంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సబ్ జూనియర్స్ బాలురు, బాలికల బాక్సింగ్ టీమ్ లను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్ తెలిపారు. మంగళవారం యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన బాక్సింగ్ జిల్లా సర్వసభ్య సమావేశంలో కామేష్ మాట్లాడుతూ తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో సబ్ జూనియర్స్ 30కేజీల నుండి 70 కేజీల వరకు 15 విభాగాల్లో పోటీలు నిర్వహించి రాష్ట్ర జట్టు ఎంపిక చేసి జాతీయ సబ్ జూనియర్స్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున అర్హత కలిగిన బాక్సర్లు ఈనెల 20వ తేదీ ఆదివారం ఉదయం 8గంటల లోపు కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో రెండు జిల్లాల బాక్సింగ్ క్రీడాకారులు వయస్సు నిర్ధారణ ధ్రువపత్రం తీసుకుని హాజరు కావాల్సిందిగా కోరారు. పూర్తి వివరాలకు కోచ్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ జీ. ఈశ్వర్ కు సెల్ నెంబర్ 7893669676, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్ 9885442131, ఖమ్మం జిల్లా వివరాలకు మాలోత్ రాజా 9949083202కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ రాజా, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డీ షమీఉద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శివాసుబ్రమణ్యం, సీనియర్ బాక్సర్ మాలోత్ గౌతమ్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.




# బీసీల మహాధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

కొత్తగూడెం టౌన్, జూలై 15 - ప్రభాతవార్త:



బిసి ప్రజాప్రతినిధుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ దగ్గర జరిగిన బీసీల మహా ధర్నాలో పాల్గొన్న వనమా రాఘవేందర్ హాజరైన వందలాది కొత్తగూడెం నియోజకవర్గ బిసి నాయకులు స్థానిక సంస్థలలో 42 వెనుకబడిన తరగతుల (బీసీపీఎఫ్) రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ, కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీల హక్కుల కోసం సాగుతున్న ఈ పోరాటానికి కొత్తగూడెం నియోజకవర్గం నుంచి బలమైన మద్దతు తెలియజేస్తూ వనమా రాఘవేందర్ ఆధ్వర్యంలో బిసి నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు చురుకుగా పాల్గొన్నారు. ఈ బిసి మహా ధర్నా లో జాతీయ బిసి సంఘం భద్రాద్రి జిల్లా యువజన అధ్యక్షులు బత్తుల మధుచంద్, మాజీ ఆత్మ కమిటీ ఛైర్మెన్ బత్తుల వీరయ్య, బిసి నాయకులు ముత్యాల ప్రవీణ్, హుస్సేన్, మధుసూదన్ రావు, జూపెల్లి దుర్గా ప్రసాద్, బండ్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ధర్నాలో పాల్గొన్న కాపు దంపతులు

కొత్తగూడెం టౌన్, జూలై 15 - ప్రభాతవార్త:




హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగిన బీసీ ధర్నాలో కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణలు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలిస్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. మంగళవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగిన బీసీల మహా ధర్నాలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలని, ఆర్డినెన్స్ పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం కోసం బీసీ రిజర్వేషన్ డ్రామా ఆడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఈ బీసీల మహా ధర్నాలో తెలంగాణ ఉద్యమకారులు దిండిగాల రాజేందర్, హుస్సేన్, రంగనాథ్, తుమ్మ శ్రీనివాస్, నిరోషా, మధు, గౌస్, నాగరాజు, విజయ్, సన్నీ, షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నియోజకవర్గం మొదటి స్థానంలో ఉంది

**- రాష్ట్రంలో చంద్రుగొండ రెండోవ స్థానం నిలిచింది**

**- నియోజకవర్గం అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం**

**- శాసనసభ్యులు జారే ఆదినారాయణ**

చంద్రుగొండ ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అశ్వారావుపేట నియోజకవర్గం మొదటి స్థానంలో నిలిచిందని శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం చంద్రుగొండ మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు చేసారు. ముందుగా మండల వ్యాప్తంగా మంజూరైన 26 షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందినవారికి సీఎం సహా నిధి నుంచి మంచురైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన స్వయంగా పరిశీలించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా తన ప్రయాణం కొనసాగిస్తున్నానన్నారు. అందులో భాగంగానే తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నాను అన్నారు. రాష్ట్రంలోనే



కనివిని ఎరుగని రీతిలో నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కూడా రాష్ట్రంలోనే అశ్వారావుపేట నియోజకవర్గం మొదటి స్థానంలో నిలిచిందన్నారు. అలాగే చంద్రుగొండ మండలం జిల్లాలో మొదటి స్థానం, రాష్ట్రంలో రెండో స్థానంలో ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యా, వైద్యం ఉపాధి , అవకాశాలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన సెమినర్ లో రాష్ట్ర శాసనసభ నుండి ఏకైక వ్యక్తిగా నేను పాల్గొనడం జరిగిందన్నారు రాష్ట్రంలో విద్య, వైద్యం, కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు సెమినార్ లో వివరించడం జరిగిందన్నారు. అసెంబ్లీ నుంచి ఒక్కడినే వెళ్లడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు రాని వాళ్ళు చింతించాల్సిన అవసరం లేదని రెండో విడతలో, మూడో విడతలో, అందరికీ ఇళ్ల ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శాసనసభ్యులను ముస్లిం మైనార్టీ నాయకులు ఘనంగా శాలువాలతో సత్కరించారు. త్వరలో చంద్రుగొండలో షాది ఖానా కు కూడా నిధులు మంజూరు చేస్తానన్నారు. అలాగే కబరస్థాన్ లో నీటి బోర్లను కూడా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, మండల సీనియర్ నాయకులు నల్లమోతు రమణ, తుమ్మలపల్లి సురేష్, బొర్రా సురేష్, సారేపల్లి శేఖర్, సంకా శంకర్, ఎస్కే అన్వర్, ఎస్కే ఇమ్రాన్, ఎస్కే వసీం, ఎండి షబ్బీర్, బుంగ శ్రీను, కిరణ్ రెడ్డి, బడుగు శంకర్, కృష్ణం రాజు, ఇస్లావత్ రుక్మిణి, బడుగు కృష్ణవేణి, మజీద్ కమిటీ సభ్యులు షమీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




# పేదలకు అండ... ఎర్రజెండా

**- వేడుకగా మూడో మండల మహాసభ స్థానిక**

**- ఎన్నికలలో ఎర్రజెండా విజయం ఖాయం**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

ఆళ్లపల్లి జూలై 15 ప్రభాతవార్త:



బడుగు బలహీన వర్గాల అండగా ఉండే పార్టీ సిపిఐ పార్టీ ననీ మండలంలో మర్కోడు గ్రామంలో మండల సిపిఐ మహాసభను ఒక పండగ వేడుకగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నానమని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. మంగళవారం సిపిఐ కార్యకర్తలతో వాడవాడనా ర్యాలీ నిర్వహించి సీనియర్ నాయకులు శ్రీరాం సమ్మయ్యతో సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల కార్యదర్శి గొగ్గెల కృష్ణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన మూడవ మహాసభలో వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ పుట్టి వంద సంవత్సరాలు అవుతున్నదని వివిధ పార్టీలు పుట్టి కనుమరుగైనవి కూడా ఉన్నాయని సిపిఐ ఎర్రజెండా పార్టీ బడుగు బలహీన వర్గాల ప్రజల వెన్నంటే ఉండి పోరాడుతుందని వారికి అండగా నిలబడుతుందని పాలక ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడే పార్టీ మన సిపిఐ పార్టీనేనని వారన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం అంబానీ ఆదానీలకు ఊడిగం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతుందని మండిపడ్డారు. మావోయిస్టులు జనజీవనంలో కలుస్తానన్న 2026 కల్లా కేంద్రం ప్రభుత్వం మావోయిస్టులను అంతం చేస్తానని అనడం అస్యకరమని ఎర్రజెండా పార్టీ వలనే బలుగు బలహీన వర్గాలకు పోడు భూములు ఉన్నాయని మన పోరాటాలు వలనే పట్టాలు వచ్చాయని ఇంకా పట్టాలు వచ్చేది ఉందని గిరిజనులతో పాటు గిరిజనేతరులకు కూడా ఆరో ఎఫ్ ఆర్ లో పోడు రెవిన్యూ భూములు పట్టాలు ఇవ్వాలని ఆనాటి కాలం నుండే ఈ ప్రాంతంలో నివసిస్తున్నారని వారికి భూభారతిలో కచ్చితంగా పట్టాలు ఇచ్చే విధంగా చూడాలని వారన్నారు . ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఇందిరమ్మ ఇల్ల కోసం రాజకీయాలు చేయవద్దని అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఫారెస్ట్ అధికారులు రైతులు సాగు చేస్తున్నటువంటి పోడు భూమిపై ఇబ్బందులు పెట్టవద్దని రైతులు సాగు చేసుకునే విధంగా చూడాలని రైతులుకు త్రి ఫేస్ కరెంటుకు అడ్డుపడకూడదని వారన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వంపై మన హక్కులను మనమే కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీదనే ఉన్నదని వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడితే కచ్చితంగా మనం విజయం సాధిస్తామని ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి స్థానిక ఎన్నికలలో సత్తా చూపించాలని అన్నారు. సిపిఐ పార్టీలో 15 కుటుంబాలు పార్టీలో చేరారని వారికి సిపిఐ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించామని అన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య మండల కార్యదర్శి కొమరం హనుమంతు సిపిఐ నాయకులు మల్లేష్ సత్యనారాయణ సురేందర్ రేసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య లోపం పంచాయతీకి శాపం...

**- కోతుల బెడదతో బెంబేలెత్తుతున్నాం**

**- ఎంపిడివోకి బిజెపి వినతి పత్రం**

లక్ష్మీదేవిపల్లి, జూలై 15 – ప్రభాతవార్త:

కోతులు గుంపులుగా సంచరిస్తూ ఇళ్ళలోకి చొరబడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, గ్రామస్తులు బెంబేలెత్తున్నామని, కోతుల బెడద నుండి ప్రజలను కాపాడాలని బిజెపి లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపిడివోకి బిజెపి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గాంధీ మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని 31 గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలు సరిగా నిర్వహించడం లేదని, ఈకారణంతో కోతులు విపరీతంగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లలో గ్రామాలలో చెత్త పేర్కొని ఉండటం, దానికి తోడు వర్షాకాలం అవటం వల్ల సీజనల్ వ్యాధులు



ప్రభలుతున్నాయని తెలిపారు. దీనిపై సత్వర చర్యలు చేపట్టవలని కోరారు. మొర్రేడు వాగు పరివాహక ప్రాంతాల గ్రామ్మాలెన శ్రీనగర్, అశోక్ నగర్, ప్రశాంతినగర్, సంజయ్ నగర్ గ్రామాలలో కోతుల బెడద విపరీతంగా ఉందన్నారు. కోతులు అనేక మందిని గాయపరచటమే కాకుండా కొందరి ప్రాణాల మీదకు తెస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సత్వరమే చర్యలు తీసుకోవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు రెడ్డెం నవీన్, శివాజీ, సీనియర్ నాయకులు గోవింద చారి, ఉపాధ్యక్షులు, కవిత, కార్యదర్శులు అరుణ, కళావతి తదితరులు పాల్గొన్నారు

# రేగాను పరామర్శించిన పూర్ణ దంపతులు

లక్ష్మీదేవిపల్లి, జూలై 15 – ప్రభాతవార్త:


ఇటివల మాతృవియోగం చెందిన భద్రాద్రి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావును లక్ష్మీదేవిపల్లి మండలం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లావుడ్యా పూర్ణ పార్వతి దంపతులు పరామర్శించారు. రేగా మాతృమూర్తి రేగా లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.




# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఘన సన్మానం

ములకలపల్లి, జూలై 15 ప్రభాతవార్త :

మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పుష్పాల కుటుంబం ఆధ్వర్యంలో మంగళవారం సన్మానం నిర్వహించి నగదు బహుమతి అందజేశారు. పుష్పాల జగన్నాథం, ఇందిరమ్మ జ్ఞాపకార్థం ఈ ఏడాది పదవతరగతిలో మండల టాపర్ గా నిలిచిన పొగళ్లపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి అన్నవరపు ఉదయ్ గణేష్కు రూ.6వేల నగదు, ములకలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినికి సున్నం శశికళకు రూ.5వేల నగదు బహుమతి ప్రోత్సాహకంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను శాలువాతో సత్కరించి అభినందించారు. పాఠశాల పూర్వ విద్యార్థి, వైరా ఎస్సై పుష్పాల రామారావు మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యధిక మార్కులు సాధించిన వారికి నగదు బహుమతి అందించడం జరుగుతుందని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత



స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పుష్పాల చంద్రరావు, పుష్పాల సాయి, నందకూరి లక్ష్మి, మండలవాసులు బండి కొమరయ్య, పువ్వాల మంగపతి, శెనగపాటి సీతారాములు, పాలకుర్తి రత్నభూషణం, సుమిత్, గుమ్మడి దేవస్వామి, లోకేష్, పాఠశాల హెచ్ఎం లత పాల్గొన్నారు.



# పెట్టుబడిదారి చేతుల్లో కీలుబొమ్మగా మహిళలు

## - ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఏపూరి లతా దేవి

చింతకాని ప్రభాతవార్త జులై 15:



మహిళల శక్తి సామర్థ్యాలను పెట్టుబడిదారీ వ్యవస్థ తన చేతుల్లో కీలుబొమ్మగా మార్చుకుందని తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ఖమ్మం జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి పేర్కొన్నారు. మంగళవారం చింతకాని మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో 3వ చింతకాని మండల తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య మహాసభను నారపోగు హేమ, అరికొట్ల సుజాత, దొబ్బల వసంత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో లతాదేవి మాట్లాడుతూ బిజేపీ కులం మతాల మధ్య చిచ్చుపెడుతూ ప్రజల మధ్య వైశమ్యాలను రెచ్చగొడుతుందన్నారు. మహిళలను వంటగదికే పరిమితం చేసేలా తమ పెట్టుబడిదారి వ్యవస్థ ద్వారా టీవీ సీరియల్స్, సెల్ఫోన్స్ వంటి వాటిని ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న ఇటువంటి శక్తులపై మహిళలు గళ మెత్తాలన్నారు. ప్రపంచంలోని పలు దేశాల్లో సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో నారీమణులు అందిస్తున్న సేవలను గుర్తు చేశారు. పురుషులకంటే మహిళలు ఎందులో తక్కువ కాదని అన్ని రంగాల్లో ముందుకు సాగాలని సూచించారు. ఇంటిని చక్కదిద్దడమే





కాకుండా సమసమాజ స్థాపనలోను భాగస్వాములు కావాలన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఈనెల 19, 20వ తేదీల్లో మధిరలో జరిగే పార్టీ జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల అధ్యక్షురాలిగా పావులూరి శ్రీలత కార్యదర్శిగా నారపోగు హేమతో పాటు 33 మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి నిర్మల జిల్లా ఉపాధ్యక్షురాలు కన్నెబోయిన విజయమ్మ కమిటీ సభ్యులు జమ్ముల లక్ష్మీ పావులూరి శ్రీలత, మహిళా నాయకులు ఏపూరి పద్మ, కొండపర్తి ఉష కొల్లి కళ్యాణి కూచిపుడి ఉమ నక్కనబోయిన సుజాత వదిమల రమాదేవి, పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు జిల్లా సమితి సభ్యులు పావులూరి మల్లిఖార్జునరావు కూచిపుడి రవి పార్టీ మండల సహాయ కార్యదర్శులు అబ్బూరి మహేష్ మార్గం శ్రీను రైతు సంఘం మండల నాయకులు దొబ్బల వెంగళరావు పదిమల వెంకటనర్సయ్య ఏఐవైఎఫ్ జిల్లా కోశాధికారి కొల్లి రవి వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి సింగారపు సత్యనారాయణ ఉపాధ్యక్షులు గోగుల ఆది తదితరులు పాల్గొన్నారు.

# నలుగురికి ఎల్ వోసీ పత్రాలు అందజేసిన ఖమ్మం ఎంపీ

## - మండల వాసులకు రూ.6లక్షలు మంజూరు

కారేపల్లి జూలై 15 ప్రభాతవార్త :

ఖమ్మంపార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో సింగరేణి మండలానికి చెందిన నలుగురు వ్యక్తులకు మోకాలి శస్త్ర చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.6 లక్షలు మంజూరైనట్లు కాంగ్రెస్ నాయకులు రైతుబంధు మాజీ చైర్మన్ గుగులోతు శ్రీనివాసరావు తెలిపారు. కారేపల్లి లో మంగళవారం మాట్లాడుతూ సింగరేణి మండలం కొత్త కమలాపురం గ్రామానికి చెందిన కొల్లి నాగమ్మ, జాలా ధనమ్మ, మొండేపూడి కృష్ణారావు, మండేపూడి సత్యమ్మ లు మోకాలి శస్త్ర చికిత్స అవసరమై..ఆర్థిక తోడ్పాటు కోసం ఇటీవల ఎంపీ ని కలిసి విన్నవించినట్లు తెలిపారు.. స్పందించిన ఎంపీ మంజూరు చేయించిన ఎల్ వోసీ పత్రాలను మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసం వద్ద బాధితులకు



అందజేశారన్నారు. నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్) లో మోకాలి ఆపరేషన్ కోసం ఒక్కొక్కరికీ రూ. 1.50 లక్షల చొప్పున కేటాయించారని, శస్త్ర చికిత్స విజయవంతమై త్వరగా కోలుకోవాలని పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాధితులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

## - డిఎంహెచ్వో కళావతి భాయి

కారేపల్లి జులై 15 ప్రభాతవార్త :



గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య శాఖ అధికారి కళావతి భాయ్ అన్నారు. సింగరేణి మండలం తవిసిబోడు గ్రామంలో ఐటీడీఏ ఏర్పాటుచేసిన మెడికల్ మొబైల్ యూనిట్లు సందర్శించారు. అనంతరం సీతారాంపురం పల్లె దవాఖానను సందర్శించి



రికార్డులను పరిశీలించారు. డ్రై డే కార్యక్రమం తనిఖీ చేశారు. వైద్య సేవలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ పరిశీలించాలన్నారు.వర్షాకాలంలో విష జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని, కాబట్టి కార్మికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కలుషిత నీరు, కలుషిత ఆహారం, అపరిశుభ్ర వాతావరణం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం వల్ల సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలుతాయన్నారు. పందులు, ఈగలు, దోమలు విషజ్వరాల వ్యాప్తికి ప్రధాన వాహకాలుగా ఉంటాయని, వాటికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సురేష్ వైద్య పంది గ్రామస్తులు ఎమ్మెల్యే విద్య, ఏఎన్ఎం అనసూర్య, ఆశ వర్కర్ శారదా గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 44వ డివిజన్లో 100 రోజుల ప్రోగ్రాం విజయవంతం

ఖమ్మం కార్పొరేషన్ జూలై 15 ప్రభాతవార్త :

ఖమ్మం కార్పొరేషన్ 44 డివిజన్లో 100 డేస్ ప్రోగ్రాం విజయవంతమైంది . దానిలో భాగంగా పెవిలియన్ గ్రౌండ్ లో తడి చెత్త పొడి చెత్త అండ్ హానికరమైన చెత్త గురించి పబ్లిక్ కి తెలియజేస్తూ క్లీన్ అండ్ గ్రీన్ చేయటం జరిగింది. ఫెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్స్ తో కలిసి అక్కడున్న పబ్లిక్ కు అవగాహన కల్పిస్తూ మూడు రకాలైన చెత్త గురించి తెలియజేస్తూ శుభ్రత పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడం జరిగింది.









# మధిర లో ఈ నెల 19, 20 తేదిలలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## - సిపిఐ మండల కార్యదర్శి యంగల



బోనకల్, ప్రభాతవార్త :

మధిరలో ఈ నెల 19, 20 తేది లలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనంద రావు కోరారు. మండలంలోని కలకోట గ్రామంలో సిపిఐ ముఖ్య కార్యకర్తలసమావేశం మంగళవారం పెద్ద రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆనంద రావు మాట్లాడుతూ..భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ లో ఆవిర్భవించిందని, బ్రిటిష్ వలసవాదుల నుండి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని స్వాతంత్రోద్యమంలో పాల్గొని కీలక భూమిక పోషించిన పార్టీ సిపిఐ దేశం అని ప్రజల కోసం జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను ముందుండి నడిపించిందని పెట్టుబడిదారి విధానానికి, దోపిడీకి, దేశ దోపిడీకి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించి కార్మిక కర్షక ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించి అనేక విజయాలు సాధించిన ఘనమైన చరిత్ర సిపిఐకి దక్కిందని అన్నారు. దున్నేవాడికే భూమి కావాలని భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి,విముక్తి కోసం, బానిసత్వం పోవాలని విరోచితంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాట రథసారథిగా సిపిఐ నాయకత్వం వహించిందని పది లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచిన పార్టీ అని నాలుగు వేల ఐదు వందల మంది అమరవీరుల ప్రజల కోసం తమ ప్రాణాలను త్యాగం చేసారని అన్నారు. ఈ మహా సభలు ఈనెల 19వ తేదీ 10 గంటలకు మధిర రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్లో ప్రారంభమవుతాయని, ఈయొక్క ప్రారంభానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు లు హాజరవుతారని అన్నారు. ఈనెల 19, 20 తేదీలలో జరిగే మహాసభల్లో 300 మంది జిల్లాలో ఎంపిక కాబడ్డ ప్రతినిధులు పాల్గొంటారని, ఈసభలలో జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించేందుకు రెండు రోజులపాటు సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు పోరాటాలకు పిలుపునిస్తారని, ఈ మహాసభలను జయప్రదం కోసం సిపిఐ మండల సమితి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు యంగల ఏలేషు, మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షుడు బలుగూరు అప్పయ్య, యంగల వెంకటమ్మ, వసంత, రమ్య, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# నేడే సిపిఐ మండల మహాసభ

పెనుబల్లి, జూన్15 ప్రభాతవార్త :

సిపిఐ తొమ్మిదవ మండల మహాసభ నేడు లింగగూడెంలో జరగనున్నట్లు సిపిఐ పెనుబల్లి మండల కార్యదర్శి కొమ్మినేని.సుధాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభ కు సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా నాయకులు సింగు నరసింహారావు, దండు ఆదినారాయణ పాల్గొననున్నట్లు తెలిపారు. సిపిఐ అభిమానులు, సభ్యులు అధిక సంఖ్యలో హాజరు కావాలని సుధాకర్ కోరారు.

# విషజ్వరాలతో కాకరవాయి గ్రామంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు

-డెంగ్యూ విష జ్వరం లక్షణాలతో భూక్య పద్మ మృతి

-వైద్యాధికారుల నిర్లక్ష్యంతో గ్రామంలో విష జ్వరాలు...

తిరుమలాయపాలెం, జూలై 14(ప్రభాత వార్త).

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల వేల రూపాయలు ఖర్చు చేస్తున్న వైద్య అధికారుల తీరు మాత్రం మారట్లేదు. మండల పరిధిలోని సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న కాకరవాయి పల్లె దావకాన( ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)లో అన్ని వసతులు కల్పిస్తున్న ప్రజల ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో శనివారం సాయంత్రం భూక్య పద్మ 50 డెంగ్యూ లక్షణాలతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. మొదట విష జ్వరంతో బాధపడుతున్న పద్మను గ్రామంలో వైద్యులు పరీక్షించిన అనంతరం ఖమ్మం లోని ప్రైవేటు ఆసుపత్రి అయినా జనతా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించగా ఆమెకు విష జ్వరం తీవ్రంగా ఉండటంతో పరీక్షించిన వైద్యులు ఆమెకు తెల్ల రక్త కణాలు పూర్తిగా పడిపోయాయని, ఆమెకు డెంగ్యూ ఉన్నట్లు వైద్యులు తెలిపారని కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో మంచినీటి కలుషితం అయ్యాయని,



కలుషితం అయినా నీటిని ప్రజలు సేవిస్తున్నారని, మంచినీటి ట్యాంకులు ఇంతవరకు శుభ్రపరచట్లేదని, గ్రామాలలోని సైడ్ కాలవలు పూర్తిగా అస్తవ్యస్తంగా ఉన్నాయని, వర్షం వచ్చిందంటే సైడ్ కాలువలలో చెత్త పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వారు తెలిపారు. విష జ్వరాలతో గ్రామంలో కొంతమంది హైదరాబాదులోని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విశ్వజారాలతో కాకరవాయి ప్రజలు ఇబ్బంది పడుతుంటే, స్థానికంగా ఉన్న వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటూ సమయపాలన పాటించకుండా గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయకుండా ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలి ఇష్టానుసారం విధులు నిర్వహిస్తున్నారని, పేద ప్రజల ఆరోగ్యం కోసం లక్షల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్న, వైద్యులు మాత్రం నిర్లక్ష్య ధోరణి విడవలేదని, ఇప్పటికైనా గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు జ్వర పిడుతులను గుర్తించి వారికి వైద్యం అందించకపోతే మరెన్నో మరణాలు జరుగుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తో పాటు జిల్లా వైద్య అధికారులు స్పందించి స్థానికంగా ఉన్న వైద్యుల పై చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రధాన రోడ్లపై అడ్డదిడ్డంగా ఆటోల నిలుపుదల..!

-ట్రాఫిక్‌కు తప్పని తిప్పలు ప్రమాదాలు కారణాల కు కారణాలు ఇవేనా..!

-రోడ్లపైనే వ్యాపారాలు తీవ్రంగా ట్రాఫిక్ సమస్యలు..!

-పోలీసుల పర్యవేక్షణ ఎక్కడ అంటున్న స్థానికులు..!



వైరా జూలై 15 ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలో బస్టాండ్ ఆవరణలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా కనబడుతున్నాయి రోడ్లపైనే వ్యాపారులు మరియు ఆటోలు నిలపడంతో ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది.వైరా మున్సిపాలిటీ పరిధిలో స్థానిక బస్టాండ్ వద్ద ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. రోడ్లపైనే వ్యాపారాలు చేస్తుండడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తున్నాయి.పలువురు వ్యాపారులు యథేచ్ఛగా కాలువలపైనే దుకాణాలను ఏర్పాటు చేసి వ్యాపా రాలు సాగిస్తున్నారు.సాయంత్రం వేళల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. సమస్యను పరిష్కరించాల్సిన పోలీసుశాఖ పట్టీ పట్టనట్లు గా ఉన్నారు.స్థానిక వైరా బస్టాండ్ సెంటర్ నుంచి రింగ్ రోడ్డు మరియు పాత సెంటర్ బస్టాండ్ సెంటర్ వరకు నిత్యం వాహనాలతో రద్దీగా వుంటుంది. బస్టాండ్ లో నుంచి బస్సులు బయటి వచ్చే సమయంలో కూరగాయలకు సంబంధించి తోపుడు బండ్లు మరియు ఖమ్మం వెళ్లే ప్యాసింజర్ ఆటోలు నిలబడవే ట్రా ఫిక్ అంతరాయానికి కారణమా. స్థానికంగా కూరగాయల తోపుడు బండ్లు కూడా రోడ్డుపై ఉండటంతో. గ్రామాల నుంచి వచ్చేవారు ద్విచక్ర వాహనాలపై వచ్చే ప్రజలు రోడ్డుపై వాహనాలను పార్కింగ్ చేస్తుండడంతో ట్రాఫిక్ రద్దీగా వుంటోంది.బస్టాండ్ ఆవరణలో సాయంత్రం సమయాల్లోవాహనాల రద్దీ ఎక్కవగా వుంటుంది.స్కూల్ బస్సులు,ఆటోలు,ఆర్టీసీ బస్సులు, ఇసుక టిప్పర్లు, ద్విచక్ర వాహనాల వల్ల ఈ రహదారిపై వెళ్లాలంటే ఇబ్బంది పడాల్సిందే.బస్టాండ్ సెంటర్లలో పండ్లను విక్రయించే తోపుడు బండ్ల వ్యాపారులు రోడ్డుపైనే నిలిపి అమ్మకాలు సాగిస్తున్నారు. రోడ్ల పైన ఆక్రమణలు రోజురోజుకూ పెరుగుతుండడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా పెరుగుతున్నాయి. రోజురోజుకి ప్రజలకు ట్రాఫిక్ కషాలు తప్పడం లేదు.గతంలో కూరగాయల మార్కెట్ కు సంబంధించి ఒక స్థలాన్ని ఏర్పరిచారు అయినా కానీ రోడ్లపైనే ఏర్పాటు చేస్తున్న తోపుడు బండ్ల ఏర్పాటు చేస్తున్నారు. డ్రైనేజీల్ పై ఏర్పాటు చేసిన షాపులు కి అద్దెలు తీసుకుంటున్నా అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహ రిస్తుండడం తో పలు అనుమానాలకు తావిస్తున్నది. పోలీసు శాఖ,మున్సిపాలిటీ అధికారులు రోడ్ల నో ఆక్రమించి షాపులు నిర్వహిస్తున్నరు..కానీ అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానిక ప్రజల్లో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. అధికారులపై స్థానికులు విమర్శిస్తున్నారు.బస్టాండ్ సెంటర్లలలోని మూలల వద్ద ఆటోలను నిలిపివేస్తుండడంతో మిగతా వాహనాలు ముందుకు కదలలేని పరిస్థితి ఏర్పడుతోంది.గతంలో పోలీస్ శాఖ ఉదయం, సాయంత్రం సమయాల్లో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా విధులు నిర్వ హించేవారు. ప్రస్తుతం పోలీసులు ట్రాఫిక్ సమస్యలను పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు అంటున్నారు.దీంతో రోడ్లపై ఆటోలు,ఇతర వాహనాల ఇష్టారాజ్యంగా మారుతోంది. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నా పట్టించుకున్నవారే కరువయ్యారని ప్రయాణికులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు పోలీస్ శాఖ అధికారులు స్పందించి ట్రాఫి క్ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.




# గంగదేవిపాడు సొసైటికి రైతు ఉత్పత్తిదారుల సంఘం మంజూరు

పెట్టుబడుల ద్వారా వచ్చే లాభాలు రైతుల ఖాతాలకే..

మంత్రి తుమ్మల నుండి మౌళిక వసతులకు నగదు అందుకున్న చైర్మన్

తల్లాడ, జులై 15, ప్రభాతవార్త



నష్టాలు లేని సొసైటీలు... ఋణాలు మంజూరు.. వసూళ్ళలో అగ్రభాగం.. ఆడిట్ నివేదిక ఆధారంగా గంగదేవిపాడు సొసైటి అభివృద్ధి పథాన పయనించడంతో మంగళవారం హైద్రాబాద్‌లోని జయశంకర్ యూనివర్శిటిలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాబార్డు చేతుల మీదుగా సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు రూ. 3 లక్షల నగదు అందుకున్నారు. తూము వీరభద్రరావు గంగదేవిపాడు సొసైటీ చైర్మన్‌గా ఏడాదిన్నర క్రితం ఎంపిక కాగా, నాటి నుండి సొసైటీను అగ్రభాగాన ఉంచటంతో పాటు రైతులు ఖరీఫ్, రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోలు ద్వారా సొసైటీకి ఆధాయం రాబట్టడమే గాక, 8 గ్రామపంచాయితీలకు విస్తరించి ఉన్న సొసైటీ నుండి రైతులకు విరివిగా ఋణాలు ఇవ్వడంతో పాటు రికవరీ చేయడం ద్వారా సొసైటీను లాభాల్లోకి రాబట్టడంతో పాటు ఏడాదికోసారి జరిగే ఆడిట్‌లో అక్రమాలకు తావులేకుండా ఉండటంతో జిల్లాలోనే గంగదేవిపాడు సొసైటికి రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పిఓ) ఎంపిక కావడంతో సొసైటీకి ప్రత్యేకంగా సీఈఓ, మరొక సిబ్బంది మౌళిక వసతులకు కేంద్ర ప్రభుత్వం ఏడాది కి రూ. 6 లక్షల చొప్పున మూడు సంవత్సరాల పాటు మంజూరు చేయనుంది. మొదట విడతగా రూ. 3 లక్షలను మంత్రి చేత అందుకున్నారు. ప్రస్తుతం సొసైటిల్లో సీఈఓతో పాటు నాలుగైదుగురు సిబ్బంది ఉండగా ఎఫ్‌పిఓలో భాగంగా సొసైటీ పరిధిలోని సభ్యులు గ్రూప్‌గా ఏర్పడి రూ. 15 లక్షలు పెట్టుబడి పెడితే మరో రూ. 15 లక్షలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది. వీటి ద్వారా లాభాలు ఆర్జిస్తే సంఘంలో సభ్యులకే లాభం వర్తించనుంది. అలాగే సభ్యులు రూ. 15 లక్షలు సమకూర్చుకుంటే మరో రూ. 10 లక్షలు కేంద్రం చెల్లించనుంది. రూ. 30 లక్షల వరకు పెట్టుబడి పెట్టుకోవడానికి మాత్రమే అవకాశముంది. ఈ సందర్భంగా రైతుల సంక్షేమం కోసం ఎఫ్‌పిఓలను బలోపేతం చేయాల్సిన బాధ్యత చైర్మన్లపై ఉందని ప్రభుత్వ లక్ష్యాలకనుగుణంగా పాలకవర్గం కృషిచేయాలని అధికారులు సొసైటీ చైర్మన్లను కోరాయి.

**గంగదేవిపాడు సొసైటీ ఎఫ్‌పిఓకు ఎంపిక కావడం అదృష్టం.. సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు...**



రైతు ఉత్పత్తి దారుల సంఘం (ఎఫ్‌పిఓ) కు గంగదేవిపాడు సొసైటీ ఎంపిక కావడం అదృష్టంగా భావిస్తున్నానని సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు అన్నారు. మంగళవారం హైద్రాబాద్‌లోని జయశంకర్ యూనివర్శిటీలో మంత్రి తుమ్మల, నాబార్డు చైర్మన్ల నుండి ఎఫ్‌పిఓలకు మౌళిక వసతులకు రూ. 3 లక్షలు డిడిను అందుకోవడంతో తమ జన్మ ధన్యమైందన్నారు. ఎఫ్‌పిఓ లో పెట్టుబడులకు బుధవారం నుండే నిధి ఏర్పాటుకు శ్రీకారం చూడతానని సొసైటీలో పెట్టుబడుల ద్వారా లాభాలు ఆర్జించటం కోసం చిత్తశుద్ధితో తన వంతు బాధ్యత నిర్వహిస్తానని ఏ లక్ష్యం కోసం అయితే ప్రభుత్వం తన సొసైటీను ఎంపిక చేసిందో ఆ లక్ష్యం చిత్తశుద్ధితో అమలుచేయడం కోసం పాలకవర్గం సొసైటీ సిబ్బందితో కలిసి కృషిచేస్తానని ఎఫ్‌పిఓలకు ఎంపికైన సొసైటీలో గంగదేవిపాడు సొసైటీను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కూడా వీరభద్రరావు అన్నారు.

# కుర్నవల్లి సొసైటి చైర్మన్, సీఈఓలకు బిగుస్తున్న ఉచ్చు..?

రూ. కోటి ఆరు లక్షల రికవరీకి ఆదేశాలు...

తల్లాడ, జులై 15, ప్రభాతవార్త



మండల పరిధిలోని కుర్నవల్లి సొసైటీ చైర్మన్, సీఈఓలకు అవినీతిపై ఉచ్చు బిగుస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సొసైటీ పాలకవర్గం నిర్మాణం ప్రారంభించిన రైస్ మిల్లు పని పూర్తి కాకముందే ఇటీవల నేలమట్టం కావడంతో ఉన్నతాధికారులు విచారణ జరిపి భారీగా అవినీతికి పాల్పడటం వల్లే మిల్లు కూలిపోయిందని ఉన్నతాధికారులకు నివేదిక అందడంతో ఈ మేరకు రెండు రోజుల క్రితం చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, సీఈఓ నరసింహారెడ్డి అక్రమాలకు ప్రధాన కారకులనే ఉద్దేశంతో ఉన్నతాధికారుల నుండి నిధుల రికవరీకి ఆదేశాలు అందాయి. ఇది ఇలా ఉండగా సొసైటీలకు లాభాలు ఆర్జించడం కోసం కుర్నవల్లి సొసైటికి ఓ రైస్‌మిల్లు మంజూరు కాగా చైర్మన్, సిఈఓలు ఏకపక్షంగా మిల్లు నిర్మాణంలో ఉండగానే అంచనాలను పెంచి నిధులు డ్రా చేసినట్లు అధికారులు గుర్తించారు.ఇటీవల సొసైటీ చైర్మన్, సీఈఓలు గ్రామ సభ నిర్వహించకుండానే అక్రమాలకు పాల్పడ్డారని, గ్రామానికి చెందిన నాయకులు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు అన్నెం కోటారెడ్డి, పోతురాజు కోటయ్యతో పాటు అన్నెం వెంకటేశ్వరరెడ్డితో పాటు మరోపది మంది ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఏది ఏమైనా కుర్నవల్లి సొసైటీ చరిత్రలో సొసైటి చైర్మన్, సీఈఓలకు కోటి ఆరు లక్షల రూపాయలు రికవరీకు ఆదేశాలు రావడం చర్చనీయాంశంగా మారింది.

# ప్రతి అధికారి విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- క్యాంటీన్‌లో టీ త్రాగి, డబ్బులు చెల్లించిన జిల్లా కలెక్టర్**

**- సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, జూలై 15, ప్రభాతవార్త :**

సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒక్క అధికారి, ప్రభుత్వ సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్మిక శాఖ, జిల్లా ఖజానా కార్యాలయం, భోజన శాల, కలెక్టరేట్ రెవెన్యూ విభాగం, ముఖ్య ప్రణాళిక అధికారి, ఉపాధి అధికారి, టూరిజం, డిఆర్డీవో, టౌన్ ప్లానింగ్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, జిల్లా వైద్యారోగ్య శాఖ, భూ సేకరణ విభాగం, ఏడి డ్రగ్స్ కంట్రోల్, ఏడి మైన్స్, భూ సేకరణ, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాలను, రికార్డు రూములను, ఓపెన్ లాంజ్, టాయిలెట్స్, క్యాంటీన్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఉద్యోగుల భోజనశాల గదిలో త్రాగునీరు సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయ తనిఖీ లో భాగంగా విద్యా శాఖ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని వంద శాతం అక్షరాస్యత సాధన దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ 10వ తరగతి ఓపెన్ స్కూల్ ద్వారా ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టి, సంపూర్ణ అక్షరాస్యత మండలంగా ప్రకటించేలా కార్యాచరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇటుక బట్టిలలో పని చేసే వారి పిల్లలకు తప్పనిసరిగా విద్య అందేలా చూడాలని అన్నారు. ప్రతి శాఖలో సిబ్బంది ఔట్ సోర్సింగ్, డిప్యూటేషన్ అధికారుల హాజరు కూడా బయో మెట్రిక్ ద్వారా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మెడికల్ రియంబర్స్మెంట్ ఫైల్స్ సకాలంలో డిస్పోజ్ చేయాలని అన్నారు. ప్రతి వారం ప్రజావాణి దరఖాస్తుల స్టేటస్ తో పాటు ప్రతి శాఖలోని అధికారులు, సిబ్బంది హాజరు వివరాలు అందించాలని అన్నారు. అధికారులు, సిబ్బంది ముందు అనుమతి లేకుండా గైర్హాజరు కారాదని, వైద్య కారణాలపై సెలవుల్లో ఉన్న వారి కారణాలు సహేతుకంగా ఉన్నవి లేనివి పరిశీలించాలన్నారు.ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని, వారి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యాలయం లోపల ఓపెన్ లాంజ్ లలో పచ్చదనం కొరకు మంచి మొక్కలు నాటాలని, ఆకర్షణీయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యాలయ పరిసరాల్లో ఖాళీ ప్రదేశాల్లో వన మహోత్సవం క్రింద మొక్కలు నాటాలని, గ్యాప్ లన్ని భర్తీచేయాలని కలెక్టర్ అన్నారు.క్యాంటీన్ పరిశీలించి వ్యాపారం ఎలా నడుస్తుంది, ఆర్థికంగా లాభాలు ఉన్నయా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ లో టీ త్రాగి, కలెక్టర్ స్వయంగా డబ్బులను చెల్లించారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి కే. శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.




## పాపటపల్లి మాజీ సర్పంచ్ సుగుణకి మాతృవియోగం

**రఘునాధపాలెం జూలై 15 ప్రభాతవార్త :**



రఘునాధపాలెం మండలం పాపటపల్లి మాజీ సర్పంచి సిగ సుగుణ మాతృమూర్తి అత్తూరి వెంకమ్మ ఖమ్మం రూరల్ ముత్తగూడెం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె పార్థివ దేహానికి ఖమ్మం నగర 53వ డివిజన్ కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య నాగరాజు పాపటపల్లి వెళ్లి నివాళులు అర్పించారు.వారితో కలసి ఉన్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి, ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారు.

# పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- రోడ్లపై ప్రయాణిస్తే స్పష్టంగా వన మహోత్సవం ప్రభావం కనిపించేలా చర్యలు**

**- అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్‌పై అధిక శ్రద్ధ వహించాలి**

**- బ్లాక్ ప్లాంటేషన్‌లో చిన్నపాటి దట్టమైన అడవులను సృష్టించాలి**

**- ఆగస్టు మొదటి వారం నాటికి అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ పూర్తి చేయాలి**

**- సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ పారిశుద్ధ్య నిర్వహణ**

**- కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం బ్యూరో జూలై 15, ప్రభాతవార్త :**

జిల్లాలోని గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల పనితీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి మంగళవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు.వన మహోత్సవం, పారిశుద్ధ్య నిర్వహణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, త్రాగు నీటి సరఫరా, ఉపాధి హామీ పనులు, ఇందిరా మహిళా డెయిరీ, తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో స్థానిక సంస్థలు, మునిసిపాలిటీ ల ఆధ్వర్యంలో పరిపాలన సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద అవెన్యూ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్ లపై అధిక శ్రద్ధ పెట్టాలన్నారు. జిల్లాలోని ప్రధాన రోడ్ల వెంబడి మొక్కలు నాటే ఆస్కారం చాలా ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరం అవెన్యూ ప్లాంటేషన్ పంచాయతీ రోడ్డు, ఆర్ అండ్ బీ రోడ్డు, పట్టణాలలో మేయిన్ రోడ్ల వెంబడి పెద్ద ఎత్తున జరగాలని అన్నారు. జిల్లాలో రోడ్డు వైపు పిచ్చి మొక్కలు అధికంగా పెరిగాయని, వీటిని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్డు వెంబడి ఎత్తైన మొక్కలు నాటాలని అన్నారు. ఆగస్టు నెలలో జిల్లా రోడ్లలో ప్రయాణిస్తుంటే వన మహోత్సవం ప్రభావం స్పష్టంగా తెలిసేలా మార్పు తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో బ్లాక్ ప్లాంటేషన్ స్థలాలను ఫైనల్ చేయాలని, మియావాకీ పద్ధతిలో మొక్కలు నాటాలని, ప్రతి మండలంలో అటవీ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు మంచి మొక్కలు నాటాలని చిన్న అడవి లాంటి ప్రాంతాన్ని సృష్టించాలని అన్నారు.బ్లాక్ ప్లాంటేషన్ లో ముఖ్య అతిథులు పాల్గొనేలా చూడాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కు రెగ్యులర్ వాటర్ సప్లై ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో కూడా 2 ఎకరాలలో అర్బన్ పార్క్ ఏర్పాటుకు స్థలాలను గుర్తించి, అక్కడ ఎటువంటి మొక్కలు నాటాలో ప్రణాళిక సిద్ధం చేసి నివేదిక అందించాలని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. జిల్లాలో ఆగస్టు మొదటి వారం నాటికి బ్లాక్ ప్లాంటేషన్, రోడ్ల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మండలం పనితీరు పరిశీలించి బాగా పనిచేసిన మండలాలకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండటం చాలా కీలకమని అన్నారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే అక్కడ తప్పనిసరిగా ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలు, భవిత సెంటర్ పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల స్థానిక సంస్థల అధికారులు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. డెంగ్యూ కేసు నమోదైన పరిసర ప్రాంతాల్లో ఫీవర్ సర్వే చేయాలని, ఆ ప్రాంతంలో మరింత సమర్థవంతంగా పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీకి ప్రభుత్వం అందించే బడ్జెట్, ఆర్థిక సంఘం నిధుల నుంచి అవసరమైన పరికరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుద్ధం, పబ్లిక్ స్పేస్, పచ్చదనం, టౌన్ ప్లానింగ్, స్పోర్ట్స్ పై పట్టణాలలో అధికంగా దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.డిసెంబర్ చివరి నాటికి ఆస్తి పన్ను వసూలు లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఉన్న నీటి కాల్వలో పిచ్చి మొక్కల తొలగింపు, పూడికతీత పనులు ఉపాధి హామి క్రింద యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాట్లలో భాగంగా మధిర నియోజకవర్గం పరిధిలో 5 మండలాల్లో ఉపాధి హామీ పనుల క్రింద క్యాటిల్ షెడ్ ల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలానికి లబ్ధిదారులను పశువుల పంపిణీ కోసం ఎంపిక చేయాలని, మొదటి విడతలో ప్రస్తుతం పశువులు ఉన్న వారిని మాత్రమే ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డైయిరీ అంశంలో ఎక్కడైనా ఎటువంటి పొరపాట్లు చేయాలని చూసినా కఠినంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి మండలంలో జూలై చివరి నాటికి గ్రౌండింగ్ పూర్తి చేయాలని అన్నారు. సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. అవెన్యూ ప్లాంటేషన్ క్రింద ఎత్తైన మొక్కలు మాత్రమే నాటాలని, ప్రతి మండలంలో అవెన్యూ ప్లాంటేషన్ క్రింద ఎన్ని మొక్కలు నాటుతున్నారు, ఎన్ని అందుబాటులో ఉన్నాయి, ఇంకా ఎన్ని ఎత్తైన మొక్కలు కావాలో ఎంపీడీవోలు రెండు రోజులలో రిపోర్ట్ అందించాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులలో నమోదయ్యే డెంగ్యూ, మలేరియా కేసుల సమాచారం కూడా స్థానిక సంస్థలకు ప్రతిరోజు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భవనాల పెండింగ్ ఆస్తి పన్ను వసూలు నోటీసులు జారీ చేయాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం ముగిసిన తర్వాత కన్వర్జెన్స్ సమావేశం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎక్కడా త్రాగునీటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం నేపథ్యంలో నీటి నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిఎంహెచ్ఓ డా. కళావతి బాయి, మున్సిపల్ కమీషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న మహాధర్నా

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 15 :




ఈ నెల 17న మణుగూరులో ఆదివాసీ సంక్షేమ పరిషత్ మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షులు సోలం హరిశంకర్ తెలిపారు. ఆయన మంగళవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరులో రామానుజవరం, తిర్లాపురం, కొత్తకొమ్ముగూడెం గ్రామాల్లో సింగరేణి సంస్థ యాజమాన్యం బొగ్గుగనుల విస్తరణలో భాగంగా ఆదివాసీ చట్టాలకు వ్యతిరేకంగా భూసేకరణ చేస్తుందన్నారు. ఈ భూసేకరణకు వ్యతిరేకంగా ఈ నెల 17న మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాధర్నాలో ఆదివాసీలు అధికసంఖ్యలో పాల్గొని ఆదివాసీహక్కులను చట్టాలను కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈసమావేశంలో మడి రమేష్, కంగాల ప్రవీణ్, కొంద్రు నాగేంద్ర, సోలం సంపత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 15 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా 2002-03 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయసమ్మేళనం కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు జీవీ.కృష్ణారావు, అరుణలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యామిని, మాధవరావు, రాజేష్, దుర్గాప్రసాద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి నెల ఏడవ తారీకు లోపే జీతాలు చెల్లించాలి...

కొత్తగూడెం, జూలై 15 - ప్రభాతవార్త:

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కార్మికులకు ప్రతినెల ఏడవ తారీకు లోపే జీతాలు చెల్లించాలని భూక్యా రమేష్ డిమాండ్ చేశారు . నేడు సింగరేణి అడ్డాల మీద కార్మికులతో ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడుతూ... ప్రతినెల ఏడవ తారీఖు లోపే జీతాలు చెల్లించే విధంగా సింగరేణి యాజమాన్యం ప్రతి కాంట్రాక్టర్ కి నిబంధనలు ప్రకారం చెప్పినప్పటికీ 20 నుంచి 25 తారీకు లోపు చెల్లిస్తున్నారని ఫలితంగా కార్మికులు అనేక ఇబ్బందులు అయ్యి నెలవారి కట్టుకునేటువంటి అప్పులు, ఈ ఎమ్మై లు , ఇంటి ఖర్చులు అనేక సమస్యలతో సతమాతమవుతున్న స్థితి ఉందన్నారు. ఆలస్యం కోసం కాంట్రాక్టర్లను కార్మికులు అడిగితే ఇష్టం వచ్చిన రీతిలో సమాధానం చెబుతున్నారన్నారు . వెంటనే అధికారులు స్పందించి ప్రతి నెల 7వ తారీకు లోపు జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారన్నారు. ఎన్నిసార్లు పదే పదే సింగరేణి అధికారులకు, డైరెక్టర్లకి, సీఎండికి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ జీతాలు చెల్లింపు విషయంలో మార్పు రావడంలేదని భూక్యా రమేష్ అన్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ఏడవ తారీకు లోపే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ మీటింగ్లలో గుగుల్ సక్రం ,భాస్కర్, రాణి తదితరులు పాల్గొన్నారు.



## సికిల్‌సెల్ పరీక్షలు



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 15 :

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ఎంజేపీటీ బీసీగర్ల్స్ నందు సికిల్‌సెల్ పరీక్షలు నిర్వహించారు. మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నిషాంత్‌రావు పర్యవేక్షించారు. అన్నిప్రభుత్వ పాఠశాలల్లో సికిల్‌సెల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, పార్వతి, అనసూర్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్స్ తక్షణమే విడుదల చేయాలి




మణుగూరు, ప్రభాతవార్త, జూలై 15 :

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మాదాసి అఖిల్ డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఎస్ఎఫ్ఐ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సకాలంలో స్కాలర్‌షిప్‌లు విడుదలకాక విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. తొలుత కళాశాల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కమిటీఅధ్యక్షులు హర్షవర్ధన్, కార్యదర్శి మనోజ్, తేజస్విని, సంగీత, రమ్యశ్రీ, సింధూర్, నందిని, సంజన, పావని, రంజిత్, జశ్వంత్, నాగసంతోష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ పోరాట ఫలితమే

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 15 :



టీబీజీకేఎస్ పోరాటఫలితంగానే సీగ్రేడ్ ఆపరేటర్ల పదోన్నతుల ఖాళీల భర్తీకోసం సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ విడుదల చేసిందని ఆయూనియన్ ఏరియా వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియాలో ఖాళీగా ఉన్న 115 సీగ్రేడు ఆపరేటర్ల పదోన్నతులను భర్తీచేసేందుకు యాజమాన్యం సర్క్యులర్ విడుదల చేయడంపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 25లోపు దరఖాస్తుల స్వీకరణ గడువు ప్రకటించిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఇజ్రాయిల్, మునిగెల నాగేశ్వరరావు, రామాచారి, మస్తాన్, మురళీకృష్ణ, బంగారి పవన్‌కుమార్, ముఖేష్‌కుమార్, రాజ్‌కుమార్, రాము, గఫూర్, రాజశేఖర్, సంపత్‌కుమార్, రేవన్, పద్దం శ్రీనివాస్, రమేష్, వినయ్, దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి అధికారులకు సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 15 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంగా ఇటీవల పదవీబాధ్యతలు చేపట్టిన బస్వోజు శ్రీనివాసాచారి, మణుగూరు ఓసీ పీవోగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్‌లను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, రామనర్సయ్య, మేకల ఈశ్వర్‌రావు, జి.పుల్లారావు, ఆవుల నాగరాజు, గోలి గంగాధర్‌రావు, రాజశేఖర్, సాయిప్రకాష్‌చారి, యుగంధర్, సందీప్, రమేష్, వీఆర్ఎన్.రెడ్డి, క్రాంతికుమార్, బ్రహ్మం, రంజాన్, దినేష్, సుధాకర్, భిక్షం, రవి, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలపై పోరాటాలు

**- తెలంగాణ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 15 :

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై దశలవారీ పోరాటాలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి బి.రాజు అన్నారు. ఆయన మగళవారం మణుగూరులో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 23, 24 తేదీల్లో అన్నిమండల కేంద్రాల్లో యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆగస్టు 1న జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని, ఆగస్టు 23న హైదరాబాద్‌లో మహాధర్నా విజయవంతం చేయాలని కోరారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను రాష్ట్రప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు తప్పవని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ మానిఫెస్టోలో పొందుపరిచిన సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్‌ను పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్‌ను విడుదల చేసి నెలాఖరులోగా విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వి.రాము, మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.ఐలయ్య, షేక్ మీరాహుస్సేన్, విజయలక్ష్మి, స్వరూపారాణి, శ్రీనాద్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక




ఇల్లందు, అర్బన్, జూలై 15, ప్రభాతవార్త :

తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ అధ్యక్షులుగా తొగర సామెల్,ప్రధాన కార్యదర్శిగా డి.ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి తెలిపారు. మంగళవారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగిన యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎన్నికైన నూతన కమిటీని ఆయన ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా రామళ్ల మోహన్ రావు,ఎలక రాధాకృష్ణ,సహాయ కార్యదర్శులుగా రామిశెట్టి నరసింహారావు,చింత నరసయ్య,కోశాధికారిగా బిచ్చు లతోపాటు మరో 10 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని అన్నారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ, గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి,కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని,మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని,పెండింగ్ వేతనాలను చెల్లించాలని,8గంటల పనిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఐఎఫ్టియు నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు నరాటి వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు తాండ్ర కిరణ్,భూక్యా తిరుపతి,కుంజ శ్రీకాంత్, బొల్లి వీరభద్రం,ఊకే పృధ్వీరాజ్ తదితరులు పాలుగోన్నారు.

## ప్రజల ప్రాణ రక్షణను అందరి భాధ్యతగా చూసుకోవాలి: ఎస్సై సూరజ్

**- పల్లిపాడులో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపడంతో ప్రజలు హర్షం..**





కొణిజర్ల జూలై 15 ప్రభాతవార్త:

మండలపరిధిలో గల పల్లిపాడు గ్రామ ప్రధాన హైవే రోడ్డు కూడలి సెంటర్ నందు ఆటోలు, తదితర వాహనాలు నిలపడంతో ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగి నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని నిన్న పలు పేపర్లలో వార్త కథనాలు రావడంతో వెంటనే స్థానిక కొణిజర్ల ఎస్సై జి సూరజ్ స్పందించి మంగళవారం నలుగురు పోలీస్ సిబ్బందిని పంపి ట్రాఫిక్ సమస్య లేకుండా ఆటో యూనియన్, ఇతర వాహనాలు, కూరగాయలు, టిఫిన్ బండ్లు యజమానులతో సానుకూలంగా మాట్లాడి ట్రాఫిక్కి అంతరాయం కలగకుండా ఉండేలా చర్యలు చేపట్టి సక్కదిద్దినారు. ఈ సందర్భంగా ఎస్సై సూరజ్ మాట్లాడుతూ ఆటో యూనియన్ వాహనదారులు, కూరగాయలబండ్ల తదితరులు ఎవరైనా పనివేసేది పొట్ట కోడి కోసమేనని, తద్వారా ఇతరులకు ట్రాఫిక్, తదితర ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలు జరగకుండా చూసుకుంటూ, ప్రజల ప్రాణ రక్షణను మన అందరి బాధ్యత అని గుర్తు ఎరిగి ముందుకు సాగాలని కోరినారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావడంతో పలువురు ప్రయాణికులు, గ్రామస్తులు, ఎస్సై సూరజ్, కృతజ్ఞతలు తెలపడంతో పాటు, ట్రాఫిక్ సమస్యను పలు పత్రికల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన మీడియా పత్రిక యాజమాన్యాలకి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏజెన్సీ సాగు భూములకు గోదావరి జలాలను అందించాలి

**- సాగర్ కాలువ ఉన్న ప్రాంతానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లు తీసుకుపోవడం అంటే గిరిజన ప్రాంత ప్రజల హక్కులను దోచుకోవడమే**

**- తెలుగు దేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు**



కామేపల్లి, జూలై 15 ప్రభాతవార్త :

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ని గిరిజన ప్రాంతానికి చెందవ లసిన గోదావరి జలాలను, అన్యాయముగా సత్తుపల్లి కి తరలించడాన్ని తెలుగు దేశం పార్టీ తరపున తీవ్రంగా ఖండి స్తున్నామని తెలుగు దేశం లీగ ల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు మంగ ళవారం తెలిపారు.ప్రాజెక్ట్ కట్టి న ప్రాంతం నుండి కాలువ తవ్విన జులూరుపాడు వరకు నీళ్లు ఇవ్వకుండా ఇప్పటికే సాగర్ కాలువ ఉన్న ప్రాంతాని కి సీతా రామ నీళ్లు తీసుకు పోవడం అంటే గిరిజన ప్రాంత ప్రజల హక్కులను దోచుకోవ డం కాదా? అసలు ప్రాజెక్ట్ కట్టిన ఉద్దేశ్యం అశ్వాపురం నుండి ములకలపల్లి మీదుగా చంద్రుగొండ, జులూరుపాడు మండలాల నుండి కామేపల్లి కారేపల్లి మీదుగా పాలేరు చెరువు వరకు ఉన్న ప్రాంతం వరకు ఉన్న మూడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిన తరవాత మిగిలిన నీళ్ళని పాలేరు చెరువు లో నింపాలని, అక్కడ నుండి సాగర్ కాలువ ద్వారా పాలేరు ఖమ్మం నియో జక వర్గంలోని ప్రాంతానికి వైరా సత్తుపల్లి ప్రాంత సాగర్ ఆయక ట్టుని స్థిరీకరించు కోవచ్చు అన్నారు.కానీ అసలు ఆయక ట్టు ప్రాంతానికి చెందవలసిన గోదావరి జలాలను అన్యాయ ముగా సత్తుపల్లి కి తీసుకు పోవడం అంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక సరైన ప్రణా ళిక లేకుండా ఎవరి స్వార్థానికి వాళ్ళు ప్రభుత్వ అధికారాలను దుర్వినియోగం చేస్తున్నట్లుగా ఉందని విమర్శించారు.ఈ దు ర్మార్గాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని ప్రజలు,రాజకీయ నాయ కులు,మేధావులు కవులు కళా కారులు వ్యతిరేకించి సీతారా మ నీళ్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని ఇప్పటి వరకు నీటి వసతి లేని ప్రాంతానికి చెందే విధము గా పోరాడాలని తెలుగు దేశం పార్టీ తరపున కోరుతున్నామ ని ఆయన పేర్కొన్నారు.

## సి.సి.రోడ్డు నిర్మాణాల నాణ్యతను పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల

రఘునాధపాలెం జూలై 15 ప్రభాతవార్త :

రఘునాథపాలెం మండల కేంద్రంలోని గోడౌన్ ఆవరణలో జరుగుతున్న సి.సి.రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ... సిమెంట్ నిర్మాణం జరిగిన తర్వాత వాటర్ క్యూరింగ్ చేయాలన్నారు..కాంక్రీట్ మేదర్ చేసి ఎంత తిక్నేస్ ఉందని పరిశీలించారు..ఫైర్ కు సంబంధించిన ఫైర్ సేఫ్టింగ్ మేదర్స్ సరిగా చేయడం లేదని,దానిలో ఉంచాల్సిన స్యాండు లేకపోవడం తో అసంతృప్తి వ్యక్తం చేశారు.. అనంతరం గోడౌన్ లో ఉన్న సన్న బియ్యం నిల్వలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను,రిజిష్టర్ లను తనిఖీ చేశారు..



# ఇల్లెందు వార్త

### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఆకారణంగా గోడ కూల్చారు..

ఇల్లెందుటౌన్, జూలై 15, ప్రభాతవార్త:



తన సొంత స్థలంలో నిర్మించుకున్న ప్రహరీ గోడను మున్సిపల్ అధికారులు కూల్చడం అన్యాయమని పట్టణంలోని 18వ వార్డుకు చెందిన పిల్లి మీనమ్మ, పందిళ్ల వెంకన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2019లో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో రెగ్యులరైజేషన్ చేయడం జరిగిందని, 2020లో డాక్యుమెంటేషన్ వచ్చినట్లు తెలిపారు. అప్పుడు తాము బిఆర్ఎస్ పార్టీలో ఉన్నామని, అప్పుడు ఆక్రమణ కానిది ఇప్పుడెలా అవుతుందని ప్రశ్నించారు. తాము పార్టీ మారినందుకే ఇలా చేస్తారా అని, ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ నాయకులకు గతంలో రోడ్డు మునిసేవిన విషయం కనబడలేదా అని ప్రశ్నించారు. తమను రాజకీయంగా ఎదుర్కోలేక ఇలా చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రహరీ గోడ విషయంలో అధికారులు తన వద్ద ఉన్న పత్రాలను పరిశీలించకుండానే ఏకపక్షంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. 76 జిఓ ద్వారా పట్టా వచ్చిన విషయంపై అధికారులు సబ్ రిజిస్టర్ కు లెటర్ పెట్టగా, ఒరిజినల్ పత్రాలే అని సబ్ రిజిస్టర్ చెప్పినట్టు తెలిపారు. గత కొన్ని ఏళ్ల నుంచి మున్సిపాలిటీకి పన్నులు చెల్లించామన్నారు. దోబీ ఘాట్ కు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 5 గుంటల భూమి కేటాయించడం జరిగిందని, ముఖ్యంగా ఆ స్థలన్ని సర్వే చేయకుండా తమ స్థలం ప్రభుత్వానిదని అనడం ఏమిటని ప్రశ్నించారు. కూల్చిన ప్రహరీ గోడకు ఎవరు బాధ్యత వహిస్తారని, న్యాయపరంగా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ విషయంపై ఇల్లందు కమిషనర్ చింత శ్రీకాంత్ ను వివరణ కోరగా ధోబి ఘాట్ సమీపంలోని ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇల్లందు తహసిల్దార్ కు లేఖ రాయడం జరిగిందన్నారు. మీనమ్మ పేరుపై 76 జిఓ ద్వారా సుమారుగా 950 గజాల స్థలానికి పట్టా ఇవ్వడం జరిగిందని, వారి స్థలం 1200 గజాలకు పైగా ఉందని నివేదికలు వచ్చాయన్నారు. దింతో గత 15 రోజుల క్రితం వారిని మున్సిపల్ కార్యాలయానికి పిలిచి 76 జిఓ ద్వారా వచ్చిన పట్టాకు అదనంగా ఉన్న స్థలం ప్రభుత్వానికి చెందినదని, మీరే మీ హద్దు దాటి కట్టిన ప్రహరీ గోడను కూల్చాలని చెప్పామన్నారు. ప్రహరీ గోడను వారు కూల్చని పక్షంలో తమ సిబ్బందితో కూల్చడం జరిగిందన్నారు.

## రక్తహీనత పరీక్షల నిర్వహణ

ఇల్లందు అర్బన్, జూలై 15, ప్రభాతవార్త:

రొంపేడు ప్రభుత్వ వైద్యశాలలో ఇందిరా క్రాంతి స్వయం సహాయక సంఘాల సభ్యులకు డా. కవిత, డా. మురళీ కృష్ణలు మంగళవారం రక్త హీనత పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ రాజు, హెచ్ఎస్ రాజు, హెచ్వి రత్నకళ, సిబ్బంది అరుణ, అశాలత, కోటేశ్వరరావు,వహీదా, వెంకట్, శాంత తదితరులు పాల్గొన్నారు.



# మాంసం దుకాణదారులు నిబంధనలు పాటించాలి

**- పురపాలక సంఘ కమీషనర్ నాగరాజు**



**అశ్వారావుపేట రూరల్, జ్యూలై 15 ప్రభాతవార్త:**

పట్టణంలో మాంసం దుకాణ దారులు నిబంధనలు పాటించాలని మున్సిపల్ కమీషనర్ నాగరాజు సూచించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని అన్నిరకాల మాంసం దుకాణ దారులకు, చేపల దుకాణ దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మాంసం, చేపల విక్రయ దుకాణ దారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రధాన రహదారి పక్కన దుకాణ విక్రయ దారులు పరిశుభ్రత పాటించాలని, దుమ్ము, దూళి, క్రిమి కీటకాలు వాలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదే విధంగా కల్తీ మాంసం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాంసం, చేపల దుకాణ దారులు ట్రేడ్ లైసెన్స్ అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని మాంసం, చేపల దుకాణ దారులు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్‌లో పెట్రోల్ బంక్ మాకొద్దు

**- ఆర్టీసీ డిఎంతో గ్రామస్తులు**

**దమ్మపేట రూరల్ జూలై 15 ప్రభాతవార్త :**





మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఆర్టీసీ యాజమాన్యం పెట్రోల్ బంక్ నిర్మాణం చేపట్టింది. గ్రామస్తులు పెట్రోల్ బంకు మాకు వద్దు బస్టాండ్ కావాలని గ్రామస్తుల మద్దతు తో 15 రోజులుగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. దీనికి పలు పార్టీలు మద్దతు తెలిపాయి. బస్టాండ్లో పెట్రోల్ బంక్ నిర్మాణం వద్దని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు. బంకు నిర్మాణ వ్యవహారం గ్రామంలో మరింత జటిలిం కాగా అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బస్టాండ్ ను పరిశీలించి ప్రజలను పెంచే ప్రయత్నం చేశారు. ప్రజానీకం అందుకు అంగీకరించలేదు దీనితో ఎమ్మెల్యే జారే సూచనల మేరకు మంగళవారం ఆర్టీసీ డిఎం రాజ్యలక్ష్మి తన సిబ్బందితో బస్టాండ్ బంకును నిర్మాణాన్ని పరిశీలించారు. బస్టాండ్ లోపలకు బస్సు వెళ్లే మార్గాన్ని అన్వేషించారు. అక్కడకు విచ్చేసిన గ్రామ ప్రజలతో మాట్లాడుతూ బంకును మరో దిశగా మార్చి బస్టాండ్ కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. దీనితో ఆర్టీసీ డిఎంకు గ్రామస్తులకు కొద్దిసేపు వాగ్వాదం నడిచింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నశెట్టి యుగంధర్ ప్రజాభీష్టం మేరకు ఆర్టీసీ బస్టాండ్ లో పెట్రోల్ బంకు ఏర్పాటుకు అభ్యంతరం తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా ఆర్టీసీ యాజమాన్యం వ్యవహరించవద్దని అధికారులను కోరారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి పొంగిలేటి పర్యటన

**దమ్మపేట రూరల్ జూలై 15 ప్రభాతవార్త :**

దమ్మపేట గురుకుల పాఠశాలలో నిర్వహించే సాయంత్రం నాలుగు గంటలకు ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొవాలని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జారే క్యాంపు కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు.



# నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే

**- జిల్లా మహాసభలను విజయవంతం చేయండి**

**- సిపిఐ జిల్లా నాయకులు రావి రామకృష్ణ**

**కారేపల్లి జూలై 15 ప్రభాతవార్త :**



నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేనని ప్రజా ఉద్యమాలే పార్టీ ఎజెండాని జిల్లా సిపిఐ నాయకులు రావి రామకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో తాత వెంకటేశ్వర్లు ఇంటి వద్ద మంగళవారం మండల సిపిఐ పార్టీ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శివరామకృష్ణ మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఖమ్మం జిల్లా 23వ మహాసభలు జులై 19, 20 తేదీలలో మధిర లో కామ్రేడ్ పోటు ప్రసాద్ మీటింగ్ హాల్ లో నిర్వహిస్తారని తెలిపారు. ఈ మహాసభలను కార్యకర్తలు పార్టీ అభిమానులు విజయవంతం చేయాలని కోరారు. పేదల కోసం, భూమి లేని పేద ప్రజల కోసం లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీదేనని, సీపీఐ పార్టీ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రజలకోసం నిరంతరం పోరాడే పార్టీ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి ఆ వర్గాలను విచ్ఛిన్నం చేసే కుట్ర జరుగుతుందన్నారు ఇప్పటికే దేశంలో నాలుగు లేబర్ కోడ్ తీసుకుని వచ్చి వాటిని అమలు చేసే ప్రయత్నం జరుగుతుందని కార్మికులు కార్మిక వర్గం వారి కనీస హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అమాయక ఆదివాసీలను ఆపరేషన్ కాగారి పేరుతో ఎన్కౌంటర్లు చేయటం దారుణం అన్నారు తక్షణమే మావోయిస్టులతో చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు కమ్యూనిస్టు పార్టీలను విచ్ఛిన్నం చేయటం ఎవరి తరం కాదన్నారు ప్రజలు ఐక్యంగా ఎర్రజెండా నాయకత్వంలో పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు1925 సంవత్సరంలో పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ప్రజా సమస్యల ఎజెండాగా పనిచేస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలలో బాగాలైనా ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి పేదవారికి మంజూరు చేయాలన్నారు, వీటితోపాటు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి ప్రభుత్వం నిజాయితీని చాటుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శివరామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్ మండల సిపిఐ కార్యదర్శి పాపినేని సత్యనారాయణ, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల శ్రీనివాసరావు సీనియర్ నాయకులు తాతా వెంకటేశ్వర్లు మండలసహాయ కార్యదర్శి చేన్నంశెట్టి భూషయ్య, రైతు సంఘం సీనియర్ నాయకులు వడ్డే వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




# పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కార్యదర్శికి వినతి

**దమ్మపేట, జ్యూలై 15 ప్రభాతవార్త:**



వర్షాకాలం నేపథ్యంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా దమ్మపేట పంచాయతీలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో చెత్తకుప్పలు ఎక్కడపడితే అక్కడ దర్శన మిస్తున్నాయని వాటిపైన ఈగలు దోమలు చేరి అంటూ వ్యాధులు రావడానికి అవకాశం ఉందని అన్నారు. గ్రామపంచాయతీ నుంచి బ్లీస్సింగ్ పౌడర్ చల్లడం గానీ, డ్రైనేజీ పూడికతీయుట, చెత్తకుప్పలు ఎత్తివేసే కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విఫలంమయ్యారని అన్నారు. ఇండ్ల ముందు షాపుల ముందు రోజు వారి చెత్త కుప్పలు తొలగించని మూలంగా ప్రజలే చెత్త ను కాల్చి వేస్తున్నారని, దమ్మపేట పంచాయతీలో పారిశుద్ధం పడకేసిందని అన్నారు. దమ్మపేట పంచాయతీ జనాభా పెరిగినప్పటికీ జనాభా కు తగ్గట్లుగా పారిశుద్ధ్య సిబ్బందిని నియమించక పోవడం వల్ల అనేక వీధుల్లో మురికి కాలువలు చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయని అన్నారు. గ్రామపంచాయతీలో వీధ్కిలెట్లు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధం తగిన ఏర్పాట్లు చేసి షాపుల ముందు ఇల్లు ముందు చెత్తకుప్పలు తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొప్పుల శ్రీను, మురహరి రఘు, రామకృష్ణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ క్యాంప్‌ను పొడిగించాలి

**దమ్మపేట, జ్యూలై 15 ప్రభాతవార్త:**



మండల కేంద్రం దమ్మపేటలో చేపట్ని మెగా ఆధార్ క్యాంపును పొడిగించి వారం రోజుల పాటు నిర్వహించాలని సిపిఎం నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య కోరారు. ఈ మేరకు మంగళవారం క్యాంప్‌కు నాలుగు మండలాల నుండి ఆధార్‌లో వివిధ మార్పులకు చేయించడం కోసం వస్తున్న జనం స్పందనబట్టి మూడు రోజులు కాకుండా వారం రోజులు జరపాలని కోరుతూ ఎంపిఓ రామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ మెఘా ఆధార్ క్యాంప్ స్వాగతించాల్సిందని, కానీ ఈ నాలుగు మండలాల్లో ఆ గ్రామ పంచాయతీల పరిధిలో ఆధార్ మార్పులపై ప్రజల్లో అవగాహన కల్పించి మెగా క్యాంపుకు తీసుకురావటంలో కొంత అధికారుల వైఫల్యం ఉందని అన్నారు. ఈ క్యాంపు దగ్గరకు వచ్చిన తర్వాత ఆధార్‌లో మార్పుల కోసం దరఖాస్తుపై సంతకాలు కోసం దమ్మపేట పంచాయతీ మొత్తం తిరగవలసి వస్తుందని అలా తిరగకుండా గ్రామపంచాయతీ కార్యదర్శులను క్యాంప్ ఆవరణలో అందుబాటులో ఉంచాలని అన్నారు. శాశ్విత ఆధార్ సెంటర్ ను అన్నపురెడ్డిపల్లి కూడా అందుబాటులోకి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్, మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు పిల్లి నాయుడు, కొప్పుల శ్రీను, మురహరి రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న వైరాలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా మహాసభ హాజరుకానున్న

### - ముగ్గురు జిల్లా మంత్రులు, ఐజేయు ప్రతినిధులు



వైరా జులై 15 ప్రభాతవార్త:

ఈనెల 24న ఖమ్మం జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ మహాసభ వైరాలో నిర్వహించనున్నారు. ఈ జిల్లా మహాసభలకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్, మరియు ఎంపీలు ఐజేయు జాతీయ రాష్ట్ర ప్రతినిధులు పాల్గొనున్నారు. మంగళవారం వైరాలో కృషి విజ్ఞాన కేంద్రం నందు జరిగిన టీయూడబ్ల్యూజే ఐజేయు వైరా యూనియన్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో పాటు ముఖ్య అతిథులుగా టి యు డబ్ల్యూ జే ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వరరావు, మరియు ఏనుగు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు జిల్లా మహాసభల నేపథ్యంలో నాలుగు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కమిటీలు పర్యవేక్షణలో జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అతిపెద్ద జర్నలిస్టు సంఘం అంటే యూడబ్ల్యూజే ఐజేయు అని నిత్యం జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడే ఏకైక పెద్ద యూనియన్ అని అన్నారు. వైరాలో జరిగే జిల్లా మహాసభలకు పెద్ద ఎత్తున జర్నలిస్ట్ సోదరులు తరలిరావాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొత్త వెంకటేశ్వరరావు, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జునరావు, గొల్లమందల విజయ్, మెరుగు కృష్ణ, ఎక్కిరాల శ్రీనివాసరావు, ఆదూరి ప్రేమ్, గద్వాల రవీందర్, ఆది శ్రీకాంత్, నల్లమోతు శ్రీనివాసరావు, మోటపోతుల బాబురావు, సూతగాని శ్రీకాంత్, మోదుగు వినోద్, సత్తెనపల్లి లక్ష్మాచారి, సాధం సాయి, అక్కిశెట్టి రవితేజ, అతాహుల్లా, ధర్మపురి రవితేజ, ప్రశాంత్, ఇజ్జగాని మురళీకృష్ణా, నల్లబోలు వెంకటరెడ్డి, పమ్మి రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతు కేంద్రానికి భూమి పూజ

### - కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్లు సత్వరమే మార్చటానికి ఉపయోగకరం

### - ఖమ్మం సర్కిల్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసచారి

కామేపల్లి, జూలై 15 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం కొత్త లింగాలలో విద్యుత్ నియంత్రిక ల మరమ్మతు కేంద్రం కు మంగ ళవారం భూమి పూజ నిర్వ హించారు. భూమి పూజ ను ఖమ్మం సూపరింటెండెంట్ ఇంజనీర్ చేయడం జరిగింది. ఈ విద్యుత్ నియంత్రికల మర్మ తుల కేంద్రం ద్వారా కామేపల్లి మండలం తో పాటు సింగరేణి, రఘునాధపాలెం, ఏన్కూర్ మండలం లోని రైతులకు కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ లు సత్వరమే మార్చుటకు ఉప యోగం కలుగుతుంది. ఈ కా ర్యక్రమం లో ఖమ్మం సూప రింటెండెంట్ ఇంజనీర్ ఇనుగు ర్తి శ్రీనివాసచారి, ఎం ఆర్ టి కన్స్ట్రక్షన్ డి ఈ భద్రు పవర్, ఖమ్మం ఆపరేషన్ డి ఈ ఎన్. రామారావు, ఈ ఈ సివిల్ వెంకటేశ్వర్లు, ఎస్ పి ఎం ఏడీ ఈ రాందాస్, కొత్తలింగాల ఏడి ఈ వైవీ ఆనంద్ కుమార్, ఎస్ పి ఎం ఏ ఈ ఇందిర, ఆపరేషన్ ఏ ఈ ఎన్. శ్రీనివాసులు, ఈఆర్ ఓ సిబ్బంది, ఆపరేషన్ సిబ్బం ది, ఎస్ పి ఎం సిబ్బంది పాల్గొన్నారు.

## చదువుల తల్లి కటాక్షించిన అడ్డుగా మారిన పేదరికం దాతల సహకారం

### - కోసం పేద విద్యార్థి నిరీక్షణ

కారేపల్లి జులై 15 ప్రభాతవార్త :





నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మొక్కవోని దీక్షతో ముందుకు వెళ్తున్న క్రమంలో పేదరికం అడ్డుగా మారింది. ఎలాగైనా ఉన్నత చదువులు చదవాలని సంకల్పబలంతో ముందుకు సాగుతున్న గిరిజన విద్యార్థికి ఆర్థిక సమస్య తలెత్తడంతో ఏమి చేయాలో అర్థం కాని స్థితిలో దాతల సహకారం కోసం నిరీక్షిస్తున్న గిరిజన విద్యార్థి రామ్ చరణ్. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన మూడు శంకర్ అరుణ కుమారుడు రామ్ చరణ్ . ప్రాథమిక విద్య ఉసిరికాయల పల్లి గ్రామంలో ప్రారంభించి ఐదో తరగతి నుండి పదవ తరగతి వరకు గాంధీనగరం గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించారు. ఖమ్మం గురుకుల పాఠశాలలో ఇంటర్ విద్య పూర్తి చేశాడు. జేఈఈ ఎంట్రెన్స్లో 964 ర్యాంక్ సాధించి మెటీరియల్ సైన్స్ నందు అర్హత సాధించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన చరణ్ ఐఐటి ఖరగ్పూర్ నందు సీటు పొందారు. అయితే ఆర్థిక ఇబ్బందులతో ఎన్నో ఇబ్బందులు పడుతున్న రామ్ చరణ్ కు ఆర్థికపరంగా ఆదుకునేందుకు దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ సందర్భంగా విద్యార్థి మాట్లాడుతూ చిన్నతనం నుండి ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్ష బలంగా ఉందన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యనభ్యసిస్తూ ముందుకు సాగుతున్నాను అన్నారు. అయితే ఐఐటీకి లక్ష 80 వేల రూపాయలు ఫీజు చెల్లించాలన్న తల్లిదండ్రుల వద్ద డబ్బులు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల పరస ఫౌండ్రి ట్రస్ట్ చైర్మన్ 7500 ఆర్థిక సహాయం అందజేశారన్నారు. దాతలు ఎవరైనా చదువుకు సహాయ సహకారాలు అందిస్తే జీవితాంతం రుణపడి ఉంటానని తెలుపుతున్నారు ఆర్థిక సహాయం అందజేసే దాతలు ఫోన్ నెంబర్ 6 2 8 13 3 72 9 7 అకౌంట్ నెంబర్ 42816206935 ఐఎఫ్సి కోడ్ నెంబర్ ఎస్బిఐ ఎన్ 002020556 చేయగలరని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## చీమలపాడులో పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు ప్రారంభించిన ఎస్వి శ్రీనివాసచారి

కారేపల్లి జులై 15 ప్రభాతవార్త :



సింగరేణి మండలం చీమలపాడు సబ్ స్టేషన్ నందు మంగళవారం రెండవ ఎం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ను జిల్లా విద్యుత్ శాఖ ఎస్సీ ఇనుగుర్తి శ్రీనివాస చారి ప్రారంభించారు. ఏజెన్సీ గ్రామపంచాయతీలో వ్యవసాయదారులకు లో వోల్టేజ్ సమస్యను అధిగమించుటకు పెరుగుతున్న వ్యవసాయ కనెక్షన్ల లోడును దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసినట్లు తెలిపారు విద్యుత్ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరఫరాను చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంఆర్టి కన్స్ట్రక్షన్ డి ఈ బద్రు పవర్ గ ఖమ్మం టౌన్ డి ఈ రామారావు ఏడి ఈ ఎస్ పి ఎ టిఆర్ఇ రాందాస్ కొత్త లింగాల ఏడిఈ ఆనంద్ కుమార్ చీమలపాడు ఏఈ రామకృష్ణ, ప్రొటెక్షన్ ఏఈ రాజేష్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ శక్తుల కోసమే ఆదివాసీలపై దమనకాండ..

### - యాదగిరి ఆదివాసులకు అండగా పల్లవిద్దాం..

కొణిజర్ల జూలై 15 ప్రభాతార్త:



మండల కేంద్రంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు బానోత్ కిషన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉదయగిరి పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 19న ఇల్లెందు పట్టణంలో రాజ్యాంగ హక్కులకై పోరాడుదాం ఆదివాసుల హక్కులను రక్షించుకుందాం, అనే అంశంపై అరుణోదయ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో జరిగే సదస్సుకు జిల్లాలో కళాకారులు అధిక సంఖ్యలో కదలి రావాలని పిలుపునిచ్చారు. దేశంలో అధికారంలో ఉన్నటువంటి బీజేపీ మోడీ ప్రభుత్వం, కార్పొరేట్ శక్తులకు బహుళజాతి కంపెనీలకు దేశ సంపదను దోచిపెడుతూ, సామాన్య ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతుందని అన్నారు. మరోవక్క అడవుల్లో ఉన్నటువంటి ఆదివాసుల కాళ్ళ కింద ఉన్న అటవీ సంపదపై కన్నేసిన కంపెనీలకు కట్టబెట్టేందుకు ఆదివాసులపై దమనకాండను కొనసాగిస్తున్నది, అడవి బిడ్డలకు అండగా ఉన్నటువంటి మావోయిస్టులను ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో దారుణంగా చంపుతున్నారని అన్నారు. కంచే చేను మేసిన చందంగా రాజ్యాంగ హక్కుల్ని కాపాడాల్సిన ప్రభుత్వం దాన్ని తుంగలో తొక్కి వనంలో జనంపై రణం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే వ్యక్తులను శక్తులను నిర్బంధించి నిర్మూలిస్తున్న దోపిడి కంటక పాలన అంతంకై కళాకారులు తమ కళాలు గళాలు ఎక్కుపెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నా శ్రీకాంత్, పరకాల లక్ష్మక్క, పి నాగయ్య, గడ్డం మహేష్, ఆర్యంపుల నాగేశ్వరరావు, కిషోర్ బి శాంతి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిఫ్ బంజరలో ముక్త్ భారత్ శిబిరం

### - 50 మందికి తెమడ పరీక్షలు

### - టీబీ పట్ల అవగాహన అలవర్చుకోవాలి

### - టీబీ రోగులు క్రమం తప్పకుండా మందులు వాడాలి

### - హెచ్ ఈఓ కె.వెంకటేశ్వర్లు

కామేపల్లి, జూలై 15 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం మున్సిప్ బంజరలో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా 30సంవత్సరాలు దాటిన 50 మంది నుండి మంగళవారం తెమడ సేకరించి పరీక్షకు ఖమ్మం పంపించారు. హెచ్ఇఓ కె.వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ టీబీ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కోరారు. టిబి రోగులు క్రమం తప్పకుండా మందులు వాడి ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నరేంద్రనాయక్ ఏఎన్ఎం అరుణ, మీనా, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎస్‌టిఎస్ విజయ కుమారి, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

# పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేస్తున్న తహశీల్దార్ నారాయణమూర్తి



*పెనుబల్లి, జులై 15, ప్రభాతవార్త:*

జిల్లా బదిలీల్లో భాగంగా పెనుబల్లి తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న భూభారతి ఆపరేటర్ రాజేష్ వేంసూరు మండలంకు, సిసిఎల్ ఆపరేటర్ మారయ్య కల్లూరుకు ఆర్డీవో కార్యాలయమునకు బదిలీ కావడం జరిగింది. ఈ ఇరువురి స్థానంలో కల్లూరు తహశీల్దార్ కార్యాలయం నుండి రమేష్, వేంసూరు తహసిల్దార్ కార్యాలయం నుండి లక్ష్మి రెడ్డి ఇక్కడకు రావడం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కళ్యాణ లక్ష్మి, రేషన్ కార్డు పనులతో పాటు మిగిలి ఉన్న పనులను శని, ఆదివారంలు సెలవు దినాలు అయినా కూడా కింది స్థాయి సిబ్బందితో కలిసి పని చేస్తు పనులు పూర్తి చేయడం జరుగుతుందని తహశీల్దార్ నారాయణమూర్తి అన్నారు. ప్రజలకు రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిరంతరం వారి సమస్యలపై పని చేస్తూనే ఉంటామని ఈ సందర్భంగా తహశీల్దార్ అన్నారు. కొత్తగా చేరిన సిబ్బందితో ఆఫీసులో పనులు వేగం పుంజుకున్నాయని అన్నారు. రైతులు, ప్రజలు తమ సమస్యల పట్ల ఎప్పుడైనా కార్యాలయం ఆఫీస్ సమయాల్లో తనని కలవవచ్చు అని తహశీల్దార్ నారాయణమూర్తి అన్నారు. పెనుబల్లి తహశీల్దార్ కార్యాలయంనకు వచ్చి నెల అయినా కూడా కార్యాలయ పరిసరాలను శుభ్రంగా ఉచ్చటమే కాకుండా నిత్యం ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటికి పరిష్కారం దిశగా పనిచేస్తున్నారు. ప్రజలకు రైతులకు సంబంధించిన ఎటువంటి ఫైళ్లను తమ వద్ద పెండింగ్ ఉంచుకోవద్దు అని కింది స్థాయి సిబ్బందికి తెలియజేశారు.




# కల్లూరుకు చేరిన సీతారామ నీరు

*కల్లూరు, జులై 15, ప్రభాతవార్త:*



కల్లూరు డివిజన్ పరిధిలోని తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలాలకు సంబంధించిన 57 వేల ఎకరాలకు సీతారామ సాగునీరు మంగళవారం కల్లూరుకు చేరాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు తోపాటు పలువురు కార్యకర్తలు ఆయన వెంట ఉండే ప్రత్యేక పూజలు కప్పల బంధం రెగ్యులేటర్ వద్ద చేశారు. ప్రభుత్వం సరైన టైంలో రైతులకు సీతారామ నీరు అందించడం పట్ల ప్రభుత్వానికి మంత్రులకు ఎమ్మెల్యేలకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు. ముందస్తుగా వేసిన నారుమడులు వరి పొలాలు ఎండిపోయే స్థితిలో ఉండటంతో ఈ సమయంలో నీరు వదలడం పట్ల రైతులు 30 వేల మంది రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడాలని కల్లూరు ఎన్ఎస్పి సర్కిల్ అధికారిని వాసంతి రైతులను కోరారు. అధికారులు కాలువలోపై నిత్యం పరిరక్షణ ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

# మధిరలో 19,20 తేదీల్లో సిపిఐ జిల్లా మహాసభలు...

## - సిపిఐ జిల్లా సభ్యులు దండు



*సత్తుపల్లి జూలై 15 ప్రభాతవార్త :*

ఈనెల 19 20 తేదీల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఖమ్మం జిల్లా 23వ మహాసభలు మధిర లో నిర్వహిస్తున్నట్లు సిపిఐ కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ తెలిపారు. సత్తుపల్లిలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలు కు ఒకసారి ఒకసారి జరిగే మహాసభల్లో మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాలు ఉద్యమాలు నిర్మాణానికి సమక్షించుకొని భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేసేందుకు జరుగుతున్నాయి అన్నారు. మహాసభల్లో 600 మంది ప్రతినిధులు జిల్లా వ్యాప్తంగా పాల్గొంటారని ప్రతినిధులు ఎన్నికైన కామ్రేడ్స్ సకాలంలో హాజరుకావాలని ఈ మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి ఒక వంద సంవత్సరాలు అయినా నేపథ్యంలో జరుగుతున్న ఈ మహాసభలకు ఎంతో ప్రాధాన్యత ఉందని ఆయన వివరించారు. కార్యక్రమంలో సిపిఐ సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమళ్ళ యోగు టౌన్ కార్యదర్శి నెంబర్ రామకృష్ణ టౌన్ సహాయ కార్యదర్శి వీరయ్య కమిటీ సభ్యులు రాజశేఖర్ పాల్గొన్నారు.

# జిల్లా తుర్కా కాశా సంక్షేమ సంఘం అధ్యక్షునిగా బడే సాహెబ్...



*సత్తుపల్లి జూలై 15 ప్రభాతవార్త :*



సత్తుపల్లి మండలం పాకల గూడెం గ్రామానికి చెందిన షేక్ బడే సాహెబ్ ను తెలంగాణ తుర్కా కాసా సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాహెబ్ నియమిస్తూనియామక ఉత్తర్వులను సోమవారం అందించారు. హైదరాబాదులో సోమవారం జరిగిన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్ చేతులమీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగిందని నూతన అధ్యక్షుడు బడే సాహెబ్ మంగళవారం పత్రికలకు తెలిపారు. ఈ సమావేశమునకు శాసనమండలి సభ్యులు అమిరెల్లి ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరైనారని అన్నారు. సమావేశ అనంతరము రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ ఉబేదుల కత్వాల్ను కలిసి తుర్క కాశాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. తుర్కా కాశ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి, జిల్లా కమిటీ తరఫున సాహెబ్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# 29వ ఆవిర్భావ దినోత్సవానికి తరలిరండి

## - ఏఐవైఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయి సాయిలు

*ములకలపల్లి, జూలై 15 ప్రభాతవార్త :*

ఆగస్టు 3న హైదరాబాద్ బాగిలింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తలపెట్టిన ఆలిండియా ఎరుకల ఉద్యోగుల సమాఖ్య(ఏఐవైఈఎఫ్) 29వ ఆవిర్భావ దినోత్సవ సభకు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయి సాయిలు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆల్ ఇండియా ఎరుకల ఉద్యోగుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ గరికె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకకు వందలాది ఎరుకబిడ్డలు తరలిరావాలని, భూమిపై పుట్టిన మొట్టమొదటి ఆదివాసీ బిడ్డలమని, భూమిపుత్రులమని పేర్కొంటూ ఇప్పుడు చరిత్రహీనులుగా మిగిలిపోతున్నామని, చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, హక్కుల సాధించుకోవడం కోసం ఆవిర్భావ దినోత్సవాన్ని వేదికగా చేసుకున్నామని, ఈ వేడుకకు రాష్ట్ర నలుమూలల నుంచి ఎరుక సోదర, సోదరీమణులు పెద్దసంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా ప్రచారకరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మహిళా సంఘ నాయకురాలు మంగ, నాగమణి, స్వరూప, యాదగిరి, నాగేశ్వరరావు, తిరుపతిరావు, బొజ్జగాని నరేష్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# హాస్టళ్ళలో మొదటి విడత దోమల మందు పిచికారి పూర్తి

*పెనుబల్లి, జులై 15, ప్రభాతవార్త:*



పెనుబల్లి మండలం లంకాసాగర్ పీహెచ్సీ పరిధిలో అన్ని వసతి గృహాల (హాస్టల్)లలో సీజనల్ వ్యాధుల నివారణ కార్యక్రమం భాగంగా డెంగ్యూ, మలేరియా దోమల రక్షణ కొరకు మంగళవారం ఏసియమ్ 5 మందు పిచికారి చేశారు. లంకాసాగర్ కెజిబివి బాలికలు, విఎం. బంజర్ ఎస్సీ బాలు హాస్టల్, విఎం బంజర్ బిసి బాలు హాస్టల్, టేకులపల్లి మోడల్ స్కూల్ బాలికల హాస్టల్, ఉప్పల చిలక కెజిబివి బాలికల హాస్టల్, పెనుబల్లి టిఎస్ ఎస్ సి బాలికల హాస్టల్, కుప్పెనకుంట్ల ఎంజెపిటిబిసి డబ్ల్యూ ఆర్ఎస్ బాలుర హాస్టల్, కుప్పనకుంట్ల ఎంజెపిటిపిసి డబ్ల్యూఆర్ఎస్ బాలికల హాస్టల్, కుప్పెనకుంట్ల టిజి డబ్ల్యూఆర్ ఈఐఎస్ బాలుర హాస్టల్, లంకపల్లి ఎంజెపిటిడబ్ల్యూబిసి బాలికల తదితర పది హాస్టళ్ళలో జిల్లా పై అధికారులు ఆదేశానుసారం, పిహెచ్సీ లంకా సాగర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సీ హెచ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో బాలికల, బాలుర హాస్టల్లో సీజనల్ వ్యాధుల నివారణ కోసం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చివరిగా లంకపల్లి బాలికల హాస్టల్ లో ఏసిఎం పిచికారి చేయటం జరిగింది. హాస్టల్లోని అన్ని గదులకు ఏసిఎం 5 స్ప్రే చేయడం జరిగింది. ఫ్రైడే డ్రై డే లో భాగంగా యాంటీ లార్వా ఆపరేషన్ వాటర్ వాటరింగ్ కూడా నిర్వహించారు. హాస్టల్లో ఉన్న విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారికి టాబ్లెట్స్ ఇవ్వడం జరిగింది, వ్యక్తిగత పరిశుభ్రత అండ్ వాష్ టెక్నిక్స్ గురించి క్షుణంగా అవగాహన కల్పించి సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్త గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి. లంకాసాగర్ హెచ్ఓ శ్రీనివాస్, ఆరోగ్య పర్యవేక్షకులు బి. నాగేశ్వరరావు, ఎస్ కె.బషీరుద్దీన్, ఎంఎల్ హెచ్పీ లిఖిత, ఎఎన్ఎం కుమారి, ఆశా వర్కర్ కుమారి, నాగమణి, అపర్ణ, వెంకటలీల, హాస్టల్ వార్డెన్ శైలజా, హాస్టల్ సూపర్వైజర్ జ్యోతి, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ ఎం. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు ఆసుపత్రి కార్మికులు సమ్మె

*కల్లూరు, జులై 15, ప్రభాతవార్త:*



కల్లూరు లోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి కార్మికులు సమ్మెలో భాగంగా రెండో రోజు మంగళవారం మోకాళ్లపై ఉండి సమ్మె చేశారు. నాలుగో నెల గడుస్తున్నావేతనాలు విడుదల చేయడంలో ప్రభుత్వం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నారని వారి వేతనాలను వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా ఉందని, జీవనం కొనసాగించాలంటే వేతనం అందక అవస్థలు పడుతున్నారని, ఈనెల 23 లోపులో వేతనాలు ఖాతాలలో జమ చేయనిచో పూర్తిస్థాయిలో విధులకు ఆటంకం కలిగిస్తామని అన్నారు. చెత్తాచెదారం ఎక్కడిది అక్కడే వదులుతామని తెలిపారు. ప్రతినెల ఐదో తేదీ లోపల వేతనాలు చెల్లించి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు, కార్మికులు కోటేశ్వరి, నాగమణి, సురేంద్ర, ప్రమోద్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

**- సన్నాల ప్రోత్సాహక రూ.500 బోనస్ పెండింగ్‌లను వెంటనే చెల్లించాలి**

**- బికేఎస్ రాష్ట్ర కార్యదర్శి విజయభాస్కర్ డిమాండ్**

నేలకొండపల్లి, జూలై 15 ప్రభాతవార్త:

జిల్లాలోని సీతారామ పెండింగ్ ప్రాజెక్టు పనులను వెంటనే పూర్తి చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ (బికేఎస్ )రాష్ట్ర కార్యదర్శి విజయభాస్కర్ డిమాండ్ చేసారు. సన్నాల ప్రోత్సాహక బహుమతిగా ప్రభుత్వం రైతులకు ఇస్తామని ప్రకటించిన రూ.500లు బోనస్ పెండింగ్ లను వెంటనే చెల్లించాలని ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపల్లి నందు భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశం లో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం సంఘ్ నాయకులు విస్తృతంగా చర్చించారు. సీతారామ ప్రాజెక్టు పెండింగ్ పనులను పూర్తి చేసి కామేపల్లి, కారేపల్లి, ఏన్కూరు మండలాలకు సాగునీరు అందించాలని సమావేశం తీర్మానించింది. సీడ్ మొక్కజొన్నలు సాగు చేస్తున్న రైతులకు కంపెనీలే నేరుగా విత్తనాలు అందించి ఒప్పందం మేరకు తిరిగి కొనుగోలు చేసి రైతులకు నేరుగా నగదు వారి ఖాతాల్లో జమ చేయాలని సమావేశంలో



తీర్మానం చేసారు. ఈ సమావేశంలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి విజయభాస్కర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున సీడ్ మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులు ఉన్నారని అయితే కంపెనీలకు రైతులకు మధ్య సమన్వయం లేని కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, మధ్య దళారీ వ్యవస్థ కారణంగా కంపెనీలు దళారీలకు నగదు వేస్తున్నప్పటికీ వారు రైతులు ఇవ్వకుండా మోసం చేయడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన చెప్పారు. కంపెనీలు నేరుగా రైతుల ఖాతాల్లో పంట సొమ్ము జమ చేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర నాయకులు మాణిక్ రెడ్డి, క్షేత్ర సంఘటన కార్యదర్శి దోనూరి రాము, జిల్లా అధ్యక్షుడు పగడవరపు శ్రీనివాసరావు, నాయకులు అందనపు రామారావు, మల్లంపాటి రమేష్ ,జిల్లా కార్యదర్శి తాళ్లూరి శ్రీనివాస్, నేలకొండపల్లి మండల భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు సోమశంకర్, రవికిరణ్, చవళం శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## హైదరాబాద్ బీసీ మహా ధర్నాకు బయలుదేరిన బిఆర్ఎస్ బీసీ నాయకులు

నేలకొండపల్లి, జూలై 15 ప్రభాతవార్త :



హైదరాబాదు నగరంలో జరుగునున్న బీసీల మహా ధర్నాకు మంగళవారం నేలకొండపల్లి నుంచి బిఆర్ఎస్ పార్టీకి చెందిన బిసి నాయకులు భారీ సంఖ్యలో వాహనాలలో తరలి వెళ్ళారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పాలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి నాయకత్వంలో వారు హైదరాబాద్ లో జరిగే బిసి మహాధర్నాకు తరలి వెళ్ళారు. స్థానిక సంస్థల లో 42శాతం బిసి రిజర్వేషన్ లకు చట్ట బద్ధత కల్పించి ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేసారు. హైదరాబాద్ బీసీ మహాధర్నా కు బయలుదేరి వెళ్ళిన బిఆర్ఎస్ నేలకొండపల్లి మండలం బిసి నాయకులలో మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, నాయకులు దాసరి ఉదయ్, కుందా శ్రీనివాసరావు, రేపాకుల సూరయ్య, లింగం ఉపేందర్, ఖమ్మం కాంతారావు, లింగం యలమంద, కాసాని వెంకటేష్, సాయి, గంగారపు నాగరాజు, షేక్ .మొగలాల్, మాదాల రాజు, తెల్లగొర్ల లింగస్వామి, వెంకట నరసయ్య, అమరగాని యల్లయ్య, సోషల్ మీడియా అధ్యక్షులు మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థినికి ల్యాప్ టాప్ వితరణ

కూసుమంచి, జూలై 15 ( ప్రభాతవార్త) :

ఎన్ ఆర్ఐ ఫౌండేషన్ మరోసారి దాతృత్వాన్ని చాటుకుంది. నిరుపేద విద్యార్థినికి చదువుకోసం మంగళవారం ల్యాప్ టాప్ అందజేసింది. కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామానికి చెందిన జడం నవీన కోదాడ కిట్స్ కళాశాలలో బీటెక్ చదువుతోంది. తల్లిదండ్రులు లేకపోవడంతో మేనమామ సహాయంతో విద్యాభ్యాసం కొనసాగిస్తోంది. ఈ విషయాన్ని ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సభ్యురాలు, హర్యతండా ప్రధానోపాధ్యాయులు తీర్థాల శ్రీదేవి లెనిన్ దృష్టికి తీసుకెళ్లారు. లెనిన్, శ్రీదేవిలు సంయుక్తంగా నవీనకు




ల్యాప్ ట్యాప్ కొనుగోలు చేసి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ కు నవీన, కుర్రి సైదులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బయ్యన బాబురావు, లెనిన్, బండి నాగేశ్వరరావు, శ్రీదేవి పాల్గొన్నారు.

## బిఎల్ఓలకు జాతీయ స్థాయి ఎన్నికల శిక్షణ కార్యక్రమం

**- పాల్గొన్న రెండు మండలాల బిఎల్ఓలు**

**- ఎన్నికల జాబితాలో పేర్లు చేర్చుట తొలగించుట**

**- బిఎల్ఓలదే కీలక పాత్ర**

**- తహశీల్దార్లు సంధ్యారాణి పుల్లారావు**

చంద్రుగొండ ప్రభాతవార్త :



జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాల తహశీల్దార్లు సంధ్యారాణి, పుల్లారావు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు మండలాల్లోని 47 పోలింగ్ స్టేషన్లకు గాను 47 మంది బూత్ స్థాయి అధికారులు హాజరయ్యారని వారు తెలిపారు. అనంతరం ఓటర్ జాబితా




సవరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధుల నిర్వహణపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఫారం 6, 7, 8, ల ప్రాధాన్యత, ఓటర్ల నమోదు విధానం, ఎన్నికల జాబితాలో కచ్చితత్వం, డిజిటల్ టూల్స్ వినియోగం, ఎన్నికల నియమావళిపై అవగాహన వంటి అంశాలపై దృష్టిసారించాలని తెలిపారు. ఈ సందర్భంగా బిఎల్ఓల అంకితభావాన్ని ప్రశంసించారు. ఇంటింటికీ తిరిగి ఓటర్ల ధృవీకరణ, ఓటర్ల జాబితాలో సవరణలు మరియు ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వంటి వారి క్షేత్రస్థాయి పని యొక్క ప్రాముఖ్యతను అభినందించారు. బూత్ స్థాయి ఏజెంట్లు (బిఎల్ఏ) బాధ్యతను మరియు పరిశుభ్రమైన మరియు సమగ్రమైన ఓటర్ల జాబితాలను నిర్థారించడానికి బిఎల్ఓలు మరియు బిఎల్ఏల మధ్య పరస్పర సమన్వయం యొక్క అవసరాన్ని కూడా వారు వివరించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను ధృవీకరించడం, పేర్లను జోడించడం మరియు తొలగించడం, వివరాల దిద్దుబాటు మరియు కొత్త ఓటర్ల నమోదును సులభతరం చేయడం వంటి బి ఎల్ వో ల కీలక బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎలక్షన్ డిటి హుస్సేన్, అన్నపురెడ్డిపల్లి విద్యాశాఖ అధికారి ఆనంద్ కుమార్, మాస్టర్ ట్రైనర్స్ జి వెంకటేశ్వరరావు, పి.ఎస్.హెచ్.వి ప్రసాద్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ లక్ష్మయ్య, సూపర్వైజర్స్ రఘు, చంద్ లాల్, బిఎల్ఓ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి శ్రేణులు సిద్ధం కండి

**- నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు**

నేలకొండపల్లి జూలై 15 ప్రభాతవార్త:




త్వరలో స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీ, ఎంపిటీసీ, జెడ్పిటిసి స్థానాలకు జరగనున్న ఎన్నికలలో పోటీ చేసేందుకు బిజెపి శ్రేణులు సిద్ధం కావాలని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. మంగళవారం కొత్త కొత్తూరు గ్రామం నందు భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల పదాధికారుల సమావేశం మండల బీజేపీ కమిటీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళు కాంగ్రెస్ కార్యకర్తలకే ఇస్తున్నారు అని ఆయన విమర్శించారు. అనేక గ్రామాలలో ఇళ్ళు లేని నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి ఇళ్ళు మంజూర్ చేయాలని అని ఆయన డిమాండ్ చేసారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బిజెపి శ్రేణులు ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి శ్రేణులు అత్యధిక స్థానాలను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అని చెప్పారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మన్నె కృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, బిజెపి పార్టీ మండల సీనియర్ నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, మండల పదాధి కారులు కొండా హర్షవర్ధన్, రాపల్లె కొండలు, కందరబోయిన వెంకటరమణ, మూడు రమేష్ ,ఇస్లావత్ నాగేశ్వరావు, పోతనబోయిన శేషగిరి, తోళ్ళ నాగరాజు, కందరబోయిన గోపీ, తంగెళ్ళ సతీష్ , గెల్లా చక్రపాణి, తాటికొండ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు

ములకలపల్లి, జూలై 15 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన ములకలపల్లిలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు ఇందిరా మహిళా శక్తి సంబరాలను మంగళవారం నిర్వహించారు. ఇటీవల ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు నిధులు కేటాయించిన సందర్భంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించి మహిళలను సన్మానించారు. ములకలపల్లి పంచాయతీ మెయిన్ సెంటర్లో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మాజీ జడ్పీటీసీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి, పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్రావు, కారం సుధీర్, పువ్వాల మంగపతి, శెనగపాటి రవి, తిరుపతిరెడ్డిలు పాల్గొని వారికి సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీలు,




గ్రామదీపికలు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# జిల్లాకు నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీషనర్ అవార్డు..

**- ఈ నెల 17న ఐఐటీ బాంబేలో అవార్డు అందుకోనున్న జితేష్ వి. పాటిల్,**

**- గ్రామీణ సమస్యల పరిష్కారానికి మార్గదర్శకంగా నిలిచిన విశిష్ట కృషికి గౌరవం**



**కొత్తగూడెం, జూలై 15 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగానికి ప్రతినిధిగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కు నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీషనర్ అవార్డు లభించింది. ఈ అవార్డు జూలై 17న ఐఐటీ బాంబేలో జరుగనున్న ఓపెన్ సోర్స్ జీఐఎస్ డేలో ఇస్రో మాజీ చైర్మన్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా ప్రదానం చేయబడనుంది. భారతదేశంలో జిల్లా స్థాయిలో మొట్టమొదటిగా ఓపెన్ సోర్స్ జీఐఎస్ కోహోర్ట్ ఏర్పాటు చేసి, గ్రామీణ సమస్యల పరిష్కారానికి జియోస్పేషియల్ టెక్నాలజీని ప్రాక్టికల్‌గా వినియోగించడంలో కలెక్టర్ విశిష్టమైన కృషి చేశారు. గోదావరి వరదలపై ఫ్లడ్ ప్రిడిక్షన్ అనాలిసిస్ కోసం జీఐఎస్ ఆధారంగా పరిష్కారాలను అమలు చేయడానికి తొలిసారిగా ప్రయత్నాలు చేయడం, గ్రామీణ స్థాయిలో జీఐఎస్ స్కిల్లింగ్, సామర్థ్య నిర్మాణంలో ఉన్నత నమూన రూపొందించడం వలన కలెక్టర్‌కు ఈ అవార్డు లభించింది. ఈ ప్రాజెక్టులో తొలి అడుగుగా, జిల్లా కలెక్టర్ చొరవతో ఐఐటీ బాంబే ఫోసెస్ జీఐఎస్, దాని భాగస్వామి హెచ్‌పీహెచ్‌ఎఫ్‌తో కలిసి భారతదేశపు మొట్టమొదటి "ఓపెన్ సోర్స్ జీఐఎస్ కోహోర్ట్" ను మే 6, 7 తేదీలలో అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీ, కొత్తగూడెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అగ్రికల్చర్, మైనింగ్, ఇంజనీరింగ్ విద్యార్థులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. జీఐఎస్ ద్వారా గ్రామీణ సమస్యల పరిష్కారానికి జియోస్పేషియల్ డేటా వినియోగం ఎలా చేయాలో ప్రాక్టికల్‌గా నేర్పించారు.

ఉదాహరణకు... గోదావరి వరదల సమయంలో నీటి స్థాయిని బట్టి ముంపు గ్రామాలను ముందుగానే గుర్తించి హెచ్చరికలు జారీ చేయడం, వివిధ పీహెచ్‌సీ, సబ్ సెంటర్ పరిధిలోని గవర్నమెంట్ స్కూల్స్ నీ జీఐఎస్ ద్వారా మ్యాప్ చేసి, పీహెచ్‌సీ పరిధిలో విద్యార్థులు ఆరోగ్యం పట్ల డాక్టర్లను అప్రమత్తం చేయటం. ఈ విధముగా , వివిధ శాఖల సమాచారమును, భౌగోళిక సమాచారంతో కలిపి అనాలసిస్ చేసి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునేలా ఉపయోపడుతుంది. భౌగోళిక డేటా ఆధారంగా క్షేత్రస్థాయి సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలు కనుగొనడం వంటి అంశాలపై ట్రైనింగ్ ఇచ్చారు. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం అభివృద్ధి దశలో కొనసాగుతోంది. ఇటువంటి జీఐఎస్ సాఫ్ట్వేర్ అందరికీ అందుబాటులో, గ్రామీణ ప్రాంతాలకు కూడా అందించటం ముఖ్యమైన మైలురాయిగా పేర్కొనవచ్చు. తదుపరి దశలో ప్రతిభావంతమైన విద్యార్థులను ఎంపిక చేసి, ఐఐటీ బాంబే ఫోసెస్ జీఐఎస్ సహకారంతో ఓపెన్ సోర్స్ జీఐఎస్ ఉపయోగించి, గ్రామీణ సమస్యల పరిష్కారానికి భౌగోళిక సమాచారమును ఏ విధముగా ఉపయోగించాలో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు రూపంలో నేర్పించడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ఇలా మన జిల్లా అభివృద్ధి పథంలో ముందు ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ ఈ ప్రయత్నంలో కృషి పడిన బీఙబీనీ బృందానికి, ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలో నవనీత్ కి అభినందనలు తెలిపారు. ఈ అవార్డు రావడం జిల్లా వాసులందరికీ గర్వకారణం అని వెల్లడించారు. ఈ అవార్డును ఫోసెస్ జీఐఎస్ ఐఐటీ బాంబే, విద్యాశాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'నేషనల్ జియోస్పేషియల్ అవార్డ్స్ 2025 (ఎడిషన్ 02) కింద ప్రదానం చేయనున్నారు. ఈ విధంగా జియోస్పేషియల్ టెక్నాలజీని సమర్థంగా వినియోగిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే విధంగా పనిచేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగాన్ని గుర్తించి జిల్లా కలెక్టర్ కు ఈ అవార్డు లభించడం, జిల్లాకు గర్వకారణం.

# రక్తదానం చేయండి జీవితాలను కాపాడండి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**కొత్తగూడెం, జూలై 15 – ప్రభాతవార్త:**

యువత రక్తదానంను ఆదర్శంగా తీసుకొని రక్తదానం చేసి జీవితాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నేతృత్వంలో జిల్లా రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఇండియన్ యూత్ సెక్యూర్డ్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణంలో రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత రక్త పరీక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత రక్త పరీక్ష శిబిరంలో పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రజలు తమ యొక్క బ్లడ్ గ్రూప్ తెలుసుకోవడం సులభతరం అవుతుందన్నారు. దీని ద్వారా అత్యవసర సందర్భాల్లో రక్తదానం చేసేందుకు సులభంగా ఉంటుందని, అత్యవసర సమయంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని కావున ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ని ఉపయోగించుకొని తమ యొక్క బ్లడ్ గ్రూపు వివరాలను తెలుసుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత రక్తదానం కార్యక్రమం ఆదర్శంగా తీసుకొని ఆపద కాలంలో రక్తదానం చేసి జీవితాలను నిలబెట్టాలని కలెక్టర్ కోరారు. ఈ రక్త పరీక్ష తేదీ కేంద్రంలో తాను కూడా రక్తపరీక్ష చేయించుకున్నానని అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉన్నానని కలెక్టర్ తెలిపారు. ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ద్వారా తమ బ్లడ్ గ్రూపు ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలా తెలుసుకోవడం ద్వారా ఎదుటి వ్యక్తికి సహాయం చేయడమే కాకుండా తన యొక్క బ్లడ్ గ్రూప్ పై అవగాహన ఉండటం స్వీయ సంరక్షణకు కూడా ఉపయోగపడుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు తమ యొక్క బ్లడ్ గ్రూప్ సంబంధిత వివరాలను తప్పనిసరిగా తెలుసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో వెంకటరమణ, మనోహర్, వెంకట పుల్లయ్య, డీఎస్పీ రెహమాన్, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, ఆటో డ్రైవర్లు, కార్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు







# చదలు పట్టిన ఫ్లవరింగ్ బొంగులు 23 కల్లా విక్రయించాలి..

**-ఎఫ్డిసి అధికారులను ఆదేశించిన ఎండి సునీత ఎం భగవత్**

**సత్తుపల్లి జూలై 15 ప్రభాతవార్త :**



సత్తుపల్లి అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డిపోలో నిల్వ ఉన్న నాలుగు లక్షల ఫ్లవరింగ్ వేదురు బొంగులు ఈ నెల 23వ తేదీ కల్లా ఎట్టి పరిస్థితుల్లోనైనా విక్రయించి తీరాలని స్థానిక ఎఫ్ డి సి అధికారులకు అటవీ అభివృద్ధి కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సునీత ఎం భగవత్ హుకుం జారీ చేసినట్లు తెలిసింది. సోమవారం సత్తుపల్లి ఎఫ్డిసి కార్పొరేషన్ డిపోలో ఫ్లవరింగ్ నిల్వ ఉన్న వేదురుబొంగుల లాట్లను ఎండి సునీత ఏం భగవత్, ఆ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ డివి రెడ్డి లు పరిశీలించిన అనంతరం సోమవారం రాత్రి డీఎం కార్యాలయంలో అధికారులతో జరిగిన సమీక్షలో ఎండి పై విధంగా సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. 1979 80 సంవత్సర కాలంలో ప్లాంటేషన్లో కట్ చేసిన ఫ్లవరింగ్ వేదురు బొంగులు దాదాపు 33 లక్షల బొంగులు సత్తుపల్లి డిపో కి తరలించడం జరిగింది. ఇట్టి ఎదురు బొంగులు వేలం పాటల ద్వారా అమ్మగా ఇంకా డిపోలో నాలుగు లక్షల ఫ్లవరింగ్ బొంగులు నిల్వ ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇట్టి నిల్వ ఉన్న బొంగులు ఇటీవల కాలంలో వచ్చిన వర్షాలకు తడిసి ముద్దవటం వల్ల అవి చదలుబట్టి వాటిని కొనటానికి ఎవరో ముందుకు రాకపోవడంతో అటవీ అధికారులకు తలనొప్పిగా తయారైంది. నిల్వ ఉండే చెదలు పట్టినా ఈ ఫ్లవరింగ్ ఎదురు బొంగులు విలువ దాదాపు కోటి రూపాయలు పైగా ఉంటుందని అధికారుల లెక్కలు బట్టి తెలుస్తుంది. వార్త దినపత్రికలో ఫ్లవరింగ్ వేదురు బొంగుల ఆమ్ముడు పోవట్లేదు అనే శీర్షిక సోమవా రం ప్రసరించటంతో అధికా రులు స్పందించారు. అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డిపో ఏర్పడిన దగ్గర్నుంచి ఇలాంటి ఫ్లవరింగ్ వేదురు బొంగులు నిల్వ ఉండి చదలబట్టి అమ్మకాలు కాక ఇబ్బంది పడ్డ రోజులు ఎప్పుడూ లేవని ఆ శాఖ అధికారులు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఒకేసారి లెక్కకు మించిన వెదురు బొంగులు కట్ చేసి డిపో కి తరలించడంతో ఎఫ్డిసి అధికారులు వేలం పాటల ద్వారా శక్తి వంచన లేకుండా యాలం పాటలు ద్వారా అమ్మినప్పటికీ ఇంకా డిపోలో ఈ బొంగులు నిలవ ఉండటంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు.



ఎఫ్ డి సి ఎండి సునీత ఎం భగవత్ ఈనెల 23వ తేదీ కల్లా నిల్వ ఉన్న ఫ్లవరింగ్ వెదురుబొంగులను అమ్మకాలు జరిపి తీరాల్సిందే అని ఆదేశాలు ఇవ్వడంతో ఎఫ్డిసి అధికారులు సతమతమవుతున్నారు. ఈ తేదీ దాటితే మరల వేలం పాటఏసే ప్రసక్తే లేదని చెప్పటంతో, ఈ తేదీ కూడా కేవలం వారం రోజులే ఉండటంతో ఇన్ని నెలల నుంచి అమ్ముడుపోని ఆ ఫ్లవరింగ్ వేదురు బొంగులు ఈ వారంలో ఎలా అమ్మాలని ఎఫ్డిసి అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఏది ఏమైనాప్పటికీ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డిపోలో చదలు పట్టిన ఫ్లవరింగ్ ఎదురు బొంగులు సమస్య ఎటువైపు మలుపు తిరుగుతుందో వేచిచూద్దాం.

# ఆయిల్‌ఫామ్ సాగు లాభదాయకం

**-జిల్లా ఉద్యాన అధికారి ఎంవి. మధుసూధన్**

**తల్లాడ, జులై 15, ప్రభాతవార్త**



ఆయిల్‌ఫామ్ సాగు లాభదాయకం అని జిల్లా ఉద్యాన అధికారి ఎంవి. మధుసూధన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తెలగారంలో దేవరపల్లి భాస్కర్ భూమిలో చేపట్టిన ఆయిల్‌ఫామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో ఉద్యాన అధికారి నరేష్, వ్యవసాయ అధికారి తాజుద్దీన్, ఏఈఓ, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్లతో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్‌ఫామ్ పంట లాభదాయకం అని, ఒకసారి నాటితే 30 సంవత్సరాల వరకు ఆదాయాన్ని ఇచ్చే పంట అన్నారు. కోతుల నుండి ప్రకృతి వైపరీత్యాల నుండి హాని లేని పంట అని, చీడ పీడలు తక్కువగా ఆశించే పంట అని, మార్కెటింగ్ సౌకర్యం ఉన్న పంట అన్నారు. ప్రభుత్వం 200 రూపాయలు విలువగల మొక్కని రాయితీ మీద 20 రూపాయలకి ఇవ్వడంతో పాటు నాలుగు సంవత్సరాల పాటు నిర్వహణ ఖర్చుల క్రింద ప్రతి సంవత్సరానికి ఎకరాకు 4200 చొప్పున ఇస్తుందన్నారు. ఆయిల్‌ఫామ్ పంటకు ఎస్సీ, ఎస్టీ లకు వంద శాతం బిసిలకు, చిన్న సన్న కారు రైతులకు 90 శాతం, ఇతరులకు 80 శాతం రాయితీపై డ్రిప్ పరికరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.